# లోకానికి నేనే వెలుగు



## క్రీస్తు తత్త్వం - శ్రీసభ సత్యం

సంపుటి-43 జనవరి - మార్చి 2020 సంచిక - 1

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.


## సంపాదక వర్గం

ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ పెల్లి అంతోని దాస్
ఫాదర్ దాసి సురేష్ కుమార్
ఫాదర్ కుర్మ తామస్

## గురువిద్యార్థుల బృందం

బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ కుమార్
బ్రదర్ మామూరి మార్కో
బ్రదర్ కల్లేపల్లి యేసుబాబు
బ్రదర్ సిగినం ప్రకాశ్
బ్రదర్ యానాద్రి బాలయేసు
బ్రదర్ కొప్పర డేవిడ్
బ్రదర్ గోవ పీటర్
బ్రదర్ కంకిపాటి అనిల్
బ్రదర్ బొమ్ము మత్తయి
బ్రదర్ కదిరేపోగు జయన్న
బ్రదర్ రామంచ శరత్ కుమార్

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ॥ 100/- యం.ఓ., డి.డి.ల ద్వారా
**St. John's Regional Seminary Society, Hyderabad**
పేరున పంపించి మమ్ముల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్:


## St. John's Regional Seminary

Ramanthapur, Hyderabad - 500 013.
Ph: 040-27201427, 27200370, Fax: 27209505
e-mail: stjohnshyd2@gmail.com



Printed at : Jeevan Institute of Printing, 2/3 Sikh Village, Sec'bad

# లోకానికి నేనే వెలుగు

సంపుటి : 43 జనవరి-మార్చి 2020 సంచిక: 1


# క్రీస్తుతత్త్వం - శ్రీసభ సత్యం


**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**

**ప్రధాన సంపాదకులు**

**ఫాదర్ పిల్లి అంతోని దాస్**

**సంచిక సంపాదకులు**



భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురు విద్యాలయం,

రామాంతపురం, హైదరాబాదు - 500 013.

ఫోన్ : 040-27201427, 27200370

E-mail: stjohnshyd2@gmail.com Website: stjohnseminaryhyd.org

# విషయసూచిక


**యేసు రక్షకుడు : విశిష్టత - విశ్వజనీనత** 9

గురుశ్రీ పిల్లి అంతోని దాస్

**విశ్వాస ప్రమాణంలో క్రీస్తు** 24

బ్రదర్ శీలం ప్రిన్స్ జేవియర్

**నిగూఢ రహస్యంలో క్రీస్తుశాస్త్రం-పునీత బెనడిక్టు సభ నియమావళి** 33

శ్రీ జయకుమార్, డి.హెచ్.

**మధ్యయుగ క్రీస్తు శాస్త్రం-1 - మనుష్యవతారం మరియు మానవ రక్షణ :** 46

**(తామస్ అక్వినాస్ మరియు జాన్ డన్స్ స్కోటస్)**

బ్రదర్ గుండ బాలకిరణ్

**మధ్య యుగ క్రీస్తు శాస్త్రం - 2: ప్రాయశ్చితసిద్ధాంతము** 54

**(ఆన్సెలమ్ మరియు బోనవెంచర్)**

బ్రదర్ గోన పీటర్

**సంస్కరణ యుగంలో క్రీస్తు శాస్త్రము** 60

**(Christology in the Reformation Period)**

బ్రదర్ పి. హృదయరాజ్

**ఆధునికయుగ క్రీస్తు శాస్త్రం-1: పరమువైపు పయనించు క్రీస్తుశాస్త్రం**

**(కార్ల్ రహ్నేర్ యొక్క ట్రాన్సెండెంటల్ క్రిస్టాలజీ)**

బ్రదర్ నందిగాం సురేష్ 64

ఆధునిక యుగ క్రీస్తు శాస్త్రం - 2
**ఆరోహణ క్రీస్తు శాస్త్రం** 79
బ్రదర్ అండుగుల శ్రీకాంత్

ఆధునిక యుగంలో క్రీస్తు శాస్త్రం-3
**విశ్వక్రీస్తు తత్వం (పియరీ టెయిల్హార్డ్ డి చార్డిన్ యొక్క క్రీస్తుతత్వం)** 96
బ్రదర్ కంగారు రాజశేఖర్

**ఆధునిక యుగం క్రీస్తు శాస్త్ర-4: అవరోహణ క్రీస్తు శాస్త్రం** 108
**(హన్స్ ఉర్స్ వాన్ బాల్తాజార్)**
బ్రదర్ గొల్లపూడి శ్రవణ్‌కుమార్

**సమకాలీన క్రీస్తు శాస్త్రం - క్రీస్తు శాస్త్రంపై ప్రస్తుత ప్రశ్నలు** 114
బ్రదర్ టి. అనిల్ కుమార్

**క్రీస్తుతత్వం : దేవుని వాక్కు - దేవుని బయల్పాటు** 124
(వాటికన్ రెండవ మహాసభ 6వ పాల్ పోప్-1965)
**బ్రదర్ సి.హెచ్. ప్రవీణ్ కుమార్**

# సంపాదకీయం



గురుశ్రీ పిల్లి అంతోని దాస్

క్రీస్తు ఒక సువార్తాసత్యం. క్రీస్తు ఒక రక్షణ మార్గం. క్రీస్తు ఒక నిత్యజీవ కారకం. ఈ క్రీస్తును గురించి అధ్యయనం చేయునదే క్రీస్తు శాస్త్రం. కాలగమనంలో యేసు జననంతో మొదలైన 'క్రీస్తు' పయనం, ఆయన రక్షణ కర్తవ్యం, సిలువలో మరణించి ఉత్థానం కావడంతో సంపూర్ణమై, పవితరాత్మ రాకతో శ్రీసభ ప్రకటనతో ఈ ప్రపంచానికి అందించబడింది. అందుకే ఆయనను అనుసరించు క్రైస్తవులు - 'ఆయన నామములో తప్ప మరే నామములో రక్షణ లేదు' (అ.కా. 4:12) – అని బలముగా, బహిరంగంగా బోధిస్తున్నారు. ఈ సత్యమును విస్తరింపజేసి, అనేకమందిని ఆ రక్షణ కృప వైపు నడిపించడానికి, వారు తమ ప్రాణాలను సహితం లెక్కచేయక ముందుకు సాగుతున్నారు.

క్రీస్తుగురించి మనకు అందుబాటలో ఉన్న ప్రధాన మూలాలు - సువార్తలు. సువార్తలు ఆయన ఉత్థానమహిమ నుండి ఉద్భవించిన శిష్యుల అనుభవాలు. క్రీస్తు మరణ పునరుత్థానములతో శిష్యులు యేసును 'ప్రభువు' గా, 'క్రీస్తు' గా, 'లోక ఏకైక రక్షకుని' గా దృఢముగా విశ్వసించారు. విశ్వసించిన ఆ పరమ సత్యాన్ని ప్రకటించారు. ఈ ప్రకటన ప్రయత్నంలో ఎదురైన అసంఖ్యాక శ్రమలను, అవమానాలను, ఆందోళనలను, శారీరక హింసలను, మానసిక ఒత్తిళ్లను, ఆధ్యాత్మిక సవాళ్లను ఆ క్రీస్తు ప్రసాదించు పవిత్రయాత్మ శక్తితో జయించారు. ఏది ఏమైనా క్రీస్తు ప్రబోధము గురించిన వారి ప్రయాణము ఎప్పుడూ ఆగిపోలేదు. తరతరాలవారికి అది అందజేయబడింది. ఈ సత్యమును అందించు క్రమంలో

'క్రీస్తు – సువార్తాసత్యం' కాస్త 'క్రీస్తు – శ్రీసభ సత్యం' గా రూపాంతరం చెందింది అనుటలో అతిశయోక్తి లేదని నేను భావిస్తున్నాను.

ఈ భావనతోనే 2019 జనవరి నుండి మార్చి వరకు సిద్ధం చేయబడిన సంచికను 'క్రీస్తుతత్త్వం – సువార్తాసత్యం' గా రూపొందించి సువార్తల ప్రకారం క్రీస్తు పరిజ్ఞానమును గ్రహించడానికి ప్రయత్నించాము. నాలుగు సువార్తలలో ప్రత్యక్షపరచబడిన క్రీస్తుని జీవితమును, ఆయన మాటలలోని అంతరార్ధమును, ఆయన క్రియలలోని నిక్షిప్తమై ఉన్న మహత్తర ఉద్దేశ్యమును, ఆయన బంధాలలోని అనిర్వచనీయమైన గాఢతను, ఆయన పాస్కాపరమ రహస్యంలోని దేవుని అనంతమైన ప్రేమను ఈ పత్రి ద్వారా గ్రహించాము. అంతేగాక, అది శ్రీసభ దైవరాజ్య ప్రకటనలో, సువార్తావ్యాప్తిలో ఎదురైన భాషాపూరిత సంఘర్షణలను, భావాపూరిత ఘర్షణలను, అన్యులకు గ్రీకులకు క్రీస్తు సత్యాన్ని ప్రబోధించు ప్రక్రియలో చోటు చేసుకున్న విబేధాలను తట్టుకొని నిలబడడానికి శ్రీసభ మహోన్నత ప్రయత్నమే చేసింది. ప్రత్యేకవిధంగా 'యేసు క్రీస్తు ఉనికిని' చాటిచెప్పడానికి – ఆయన స్వభావమును, తత్త్వము ను వర్ణించడానికి, వివరించడానికి, అర్దవంతంగా గ్రహింపజేయడానికి శ్రీసభ చేసిన విశ్వాస ప్రయత్నాలు, విశ్వసించిన సత్యమును స్థిరపర్చడానికి అది చేసిన కృషి వర్ణనాతీతం. నేడు మనం అనుభవించు ఈ క్రీస్తు సత్యఫలం ఆనాటి ఆ శ్రీసభ 'విశ్వాస అధ్యయనం' అని నిస్సంకోచంగా చెప్పగలం.

ఇప్పుడు ఈ రెండవ సంపుటి – 'క్రీస్తు తత్త్వం – శ్రీసభ సత్యం' మొదటి సంపుటి – 'క్రీస్తు తత్త్వం – సువార్తాసత్యం' అనడానికి అనుబంధంగా, కొనసాగింపుగా మీకు అందించబడుతుంది. ఇందులో శ్రీసభ చరిత్రలో క్రీస్తు శాస్త్ర అధ్యయనం ఏవిధంగా ఒక క్రమ పద్ధతిలో అభివృద్ధి చెందుతూ వచ్చి, మన తరానికి చేరింది అను విషయములను చదవగలం. మొదట – క్రీస్తు విశిష్టమైన రక్షణను, ఆయన విశ్వజనీనమైన కార్యమును, ఇతర మతాలతో పోల్చుకుంటే ఆయన రక్షణలోని ప్రత్యేకతను మనం చదువుతాము. తర్వాత 'విశ్వాస ప్రమాణం' లో క్రీస్తు శాస్త్రమును,

నిగుప్త రహస్య యుగంలో (mysticism) క్రీస్తుని అవగాహన, మధ్య యుగంలో క్రీస్తుని అధ్యయనము గురించి చర్చించడం జరిగినది. అటుపిమ్మట ఆధునిక యుగంలో క్రీస్తు శాస్త్రము ఏవిధంగా – ఆరోహణ, అవరోహణ క్రీస్తు శాస్త్రంగా అధ్యయనం చేయబడింది అను విషయమును, నేటి సమకాలీన యుగంలో రెండవ వాటికన్ మహాసభ పాత్రలలో క్రీస్తుని చర్చ, ప్రస్తుత కాలంలో క్రీస్తు శాస్త్రము గురించిన కొన్ని ప్రశ్నలు, సమస్యలు కూడా పొందుపరచడం జరిగింది.

ఈ 'క్రీస్తు తత్త్వం – శ్రీసభ సత్యం' ద్వారా చదువరులు, విశ్వాసులు క్రీస్తు జ్ఞానమందు మరింత ఎక్కువగా పురోగతి పొందగలరని ఆశిస్తున్నాము. ఈ ప్రతిని సిద్ధము చేయుటకు తమ అమూల్యమైన సమాయమును వెచ్చించి, తమ వంతు పాత్రను పోషించిన ప్రతి రచయితకు నా కృతజ్ఞతలు, అభినందనలు. ఈ భక్త యోహాను గురువిధ్యాలయ ప్రచురణ 'లోకానికి నేనే వెలుగు' అను పత్రికను ఆదరించి ఆధ్యాత్మిక మేలులు పొందుతున్న తెలుగు క్రైస్తవ ప్రజానికానికి మా హృదయంజాలులు – ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు.

ప్రేమతో.. ప్రార్ధనతో ..

**గురు శ్రీ పిల్లి అంతోని దాస్**

సంచిక సంపాదకులు

# యేసు రక్షకుడు : విశిష్టత - విశ్వజనీనత



గురుశ్రీ పిల్లి అంతోని దాస్

## 1. రక్షకునిగా యేసుని ప్రత్యేకమైన విశ్వజనీనత

యేసుక్రీస్తునందు విశ్వాసం రెండువేల సంవత్సరముల వయసు కలది. నేడు ఈ విశ్వాసం ఒక విచిత్రమైన వినూతనమైన ప్రశ్నను ఎదుర్కొంటుంది: క్రైస్తవ విశ్వాసానికి ఇతర మతాలకు మధ్య ఉన్న సంబంధం ఏంటి? ఇంతకు మునుపు కంటే ఈ ప్రశ్న నేడు చాలా బలంగా, నేరుగా సంధించబడుతుంది. ఈ ప్రశ్నకు బదులు ఇవ్వడమే నేటి అవసరం: యేసు అందరి రక్షకుడని, కేవలం ఆయన గురించి ఎరిగిన వారికి మాత్రమే కాదు, ఇతర మతాలలో తమ విశ్వాసాన్ని ప్రకటించు వారికి కూడా ఆయన రక్షకుడని చెప్పడం ఎలా సాధ్యమవుతుంది? నిజమే, మొదటి ప్రభోదమునుండి కూడా, పేతురుతో పాటు క్రైస్తవులందరూ ఒక విశ్వాసాన్ని ప్రకటిస్తూనే ఉన్నారు: మరెవరినందు రక్షణ లభించదు, రక్షణ కలిగించు నామము మరెవరికీ ఇవ్వబడలేదు (అ. కా. 4:12). ఈ దృఢ విశ్వాసమే క్రైస్తవులను నడిపించింది, ఆదినుండి సువార్తను సకల దేశాలను ప్రకటించులా వారిని ప్రభావితం చేసింది. ఇది తేలికగా తీసుకోగలిగే అంశం కాదు, ఎందుకంటే ఈ ప్రబోధ ఆజ్ఞ ప్రత్యక్షంగా యేసునుండే వచ్చింది (మత్తయి 28:18-20). ఈ ప్రబోధ పరిచర్య కార్యాన్ని యేసు తన శిష్యులకు అప్పగించాడు. అనగా ఈ సువార్తను ఆలకించిన వారు విశ్వసింపగలరు, రక్షింపగలరు. ఇదే రెండువేల

సంవత్సరాల నుండి వస్తున్న సాంప్రదాయం. తరతరముల నుండి క్రైస్తవ ప్రకటనం అది విశ్వసించి అనుసరించు దాని గురించి అన్వేషిస్తూనే ఉంది.

ఈ విశ్వాస పరిధి పౌలు ప్రబోధనతో విస్తరించబడింది: సమస్త ప్రజలు రక్షింపబడాలని, అందరూ సత్యమును తెలుసుకోవాలని దేవుడు కోరుకున్నాడు. ఆ సత్యమే: ఒక దేవుడు మాత్రమే ఉన్నాడని, దేవునికి మనిషికి నడుమ ఒక 'మధ్యవర్తి' మాత్రమే ఉన్నాడని, ఆయనే అందరికొరకు తనను తాను పరిహారముగా సమర్పించుకున్న మానవుడైన యేసు క్రీస్తు అని (1 తిమోతి 2:4-6) విశ్వసించడం. ఈ వాక్యంలో ఒకే నాణేనికి రెండు వైపులు ఉన్నట్లుగా రెండు విషయాలు గోచరమవుతున్నాయి: మొదటిది - విశ్వమంతా రక్షణ పొందాలను దేవుని సంకల్పం, రెండవది - ప్రత్యేకమైన, విశ్వజనీనమైన యేసుని మధ్యవర్తిత్వం. ఇది ఒక ప్రామాణికమైన, రాజీలేని క్రైస్తవ విశ్వాసంగా కనిపిస్తుంది. ఇంతవరకు బాగుంది. అయితే ఇక్కడ వేదాంతపరమైన సమస్య ఎదురవుతుంది: ఈ విశ్వాసమును మొదటగా క్రైస్తవులకు, ఆపిమ్మట ఇతర మత విశ్వాసములకు హేతుబద్ధముగా వివరించడం ఎలా సాధ్యమవుతుంది. గత అరువది ఏళ్లనుండి, అనగా ఇతర మతాలతో క్రైస్తవ విశ్వాసం సంబంధం కలిగిఉంది అని తెలుసుకునే ప్రయత్నం ప్రారంభం అయినప్పటి నుండి, ప్రత్యేక విధంగా ద్వితీయ వాటికన్ మహాసభ లోని 'అన్యమతాలతో అనుబంధం' (Nostra Aetate) అను 'ప్రకటన' లో (Declaration) భాగంగా క్రీస్తుశాస్త్రము ఈ విశ్వమును ఏవిధంగా ప్రకటించాలి అని అన్వేషిస్తూనే ఉంది. ఆ అన్వేషణలో భాగంగా వేదాంతపరమైన నిర్ణయాలు, శ్రీసభ బోధనలు, అవగాహనా పూరితమైన కొన్ని సూచనలు ఈ అంశంలో పొందుపరచడం జరుగుతుంది.

## ౨. వేదాంతపరమైన ఒక స్థానం:

పలువిధములైన వేదాంత విధానములను పరిశీలించినపుడు కొన్ని నిర్ణయాలు చేయగలం: రక్షణ కేవలం యేసుక్రీస్తు నుండి శ్రీసభ ద్వారా వస్తుందా? లేదా శ్రీసభతో సంబంధం లేకుండా ఆయన నుండి మాత్రమే వస్తుందా? లేదా శ్రీసభతో

గాని, క్రీస్తుతో గాని సంబంధం లేకుండా దేవుని నుండి మాత్రమే వస్తుందా? వీటిని నిశితంగా పరిశోధించినపుడు కొన్ని విధానాలు, వాటి ఫలితాలు తెలుస్తాయి. శ్రీసభ కేంద్రీకృత విధానం, ఇది శ్రీసభలో చేరితే మాత్రమే రక్షణ అని బోధించు విధానం. దైవకేంద్రీకృత విధానం, ఇది అందరు రక్షణ పొందు అవకాశం ఉంది అని బోధించు విధానం. అయితే ఈ రెండిటి ద్వారా ఇతరమతాలతో యేసు ఎటువంటి బంధమును కలిగి ఉన్నాడు అను ప్రశ్న తలెత్తుతుంది. తమ తమ మతాలతో ఒక సభ్యత్వం కలిగి ఉన్నప్పటికీ ఇతర మతాల వారు క్రీస్తుని రక్షణలో పాలుపంచుకుంటారా? దీనిని గ్రహించాలంటే, ఐదు ఆధిపత్య విధానాలను గ్రహించాలి.

**శ్రీసభ కేంద్రీకృత విధానం:** ఇది తనతో లేని వారిని బహిష్కరిస్తుంది. గొప్ప అపార్ధమునకు గురియైన ఒక నానుంది ఉంది: 'శ్రీసభ వెలుపల రక్షణ లేదు' (extra Ecclesiam nulla salus). ఈ విధానంలో క్రీస్తు ఇతర మతాలకు ప్రత్యర్థిగా భావించబడతాడు. అనగా, ఏ వ్యక్తియైన కేవలం సువార్తను అంగీకరించడం ద్వారా, శ్రీసభతో సంబంధం కలిగి ఉండడం ద్వారా మాత్రమే రక్షణ పొందగలడు. అంటే, ఇతర మతాలు రక్షణ మార్గాలు కావు. 12వ భక్తినాథ పాపుగారి అధికార పూర్వక బోధనాల తర్వాత, ద్వితీయ వాటికన్ మహాసభ చర్చల తర్వాత ఈ 'శ్రీసభ కేంద్రీకృత విధానం' కనుమరుగు అయ్యింది. బాహ్యంగా శ్రీసభకు చెందకపోయినప్పటికి రక్షణ అవకాశం ఉంది అని అవగాహన మొదలయ్యింది.

**'పరిపూర్తి' విధానం:** ప్రపంచంలోని అన్ని మతాలు కూడా మానవ సహజపూరిత ఆధ్యాత్మిక అన్వేషణను వ్యక్తం చేస్తున్నాయి. ఈ విధానం ప్రకారం, ఈ మతాలలోని మానవుని ఆధ్యాత్మిక ఆకాంక్ష దేవుడు క్రీస్తుద్వార అందించు రక్షణలో 'పరిపూర్తి' అయ్యింది. క్రైస్తవేతర మతాలలో అనేక సానుకూలమైన మంచి విషయాలు ఉన్నప్పటికీ అవి క్రైస్తవ రక్షణ మార్గంతో సమానం కావు, అవి ఆయా విశ్వాసులకు ఒక ఖచ్చితమైన రక్షణనిచ్చు మార్గాలుగా మనుగడను కలిగి ఉండలేదు. అనగా, క్రీస్తుని సువార్తను స్వీకరించకుంటే రక్షణ లేదు.

**క్రీస్తుకేంద్రీకృత విధానం:** ఈ విధానం, దేవుని సంకల్పమైన సర్వజనావళి రక్షణకు మరియు ప్రతి నరునిలోని సాంస్కృతిక మతపర సాంప్రదాయపూరిత రక్షణ ఆశకు మధ్య ఒక వారధిని నిర్మిస్తుంది. అనగా, ప్రతి విశ్వాసి తమ తమ మతంలోనే ఉంటూ రక్షణ పొందగలడు అయితే ఇది క్రీస్తుని అగోచరమైన రక్షణ క్రియను బట్టి కృపను బట్టి మాత్రమే ఉంటుంది. కార్ల్ రానర్ 'అగోచర క్రైస్తవులు' అని ఇతర మత విశ్వాసులను సంబోధిస్తాడు. దీనికి కారణం, ఒక విశిష్ఠమైన మధ్యవర్తిగా క్రీస్తు ప్రతీ మతంలోనూ 'గోప్యంగా' ఉంటున్నాడు. ఈ మతాలు సాధారణంగా శ్రీసభలో భాగం కావాలి. అయినప్పటికీ, సువార్తను బహిరంగంగా అంగీకరించనప్పటికీ రక్షణ అవకాశం ఇంకా వారికి ఉంది. అయితే ఈ రక్షణ అవకాశం క్రీస్తు లేకుండా, క్రీస్తుని రహస్య ప్రభావం లేకుండా సాధ్యంకాదు. ఈ విధానం ఇప్పుడు కతోలిక విశ్వాసంలో చాలా విస్తృతంగా ఉంది.

**దైవకేంద్రీకృత విధానం:** ఈ విధానం ప్రకారం క్రీస్తు దేవుని చారిత్రాత్మక, విమోచనాత్మక ప్రత్యక్షతకు శిఖరము – అత్యంత ఉన్నతమైన సాక్ష్యం. అయితే ఇతర మతాలతో పోలిస్తే ఇది ప్రత్యేకమైనది కాదు, మహెూన్నతమైనది కాదు. ఇక్కడ మనకు రెండు రకాల ఆలోచనలు స్పష్టం అవుతున్నాయి. మొదటిది – యేసు క్రీస్తు రక్షణకు 'నిర్మాణాత్మక' (constitutive) అవసరం కాదు, అయితే ఆయన ఖచ్చితంగా 'ఆవశ్యకమైన' (normative) అవసరం. ఆయనే కాదు, ఇతర మధ్యవర్తులు కూడా ఉన్నారు. అయితే క్రీస్తు దేవుని సంపూర్ణ రూపము మాత్రమే, 'ఏకైక రూపము' కాదు అని భావించామంటే, ఆయన లేకున్నా రక్షణ సాధ్యం అవుతుంది అను భావన కూడా వ్యక్తం అవుతుంది. రెండవది – యేసుక్రీస్తు రక్షణకు 'నిర్మాణాత్మక' అవసరం కాదు, 'అవశ్యకమైన' అవసరం కాదు, దేవుడు మానవుని కొలతలకు అతీతంగా, మానవ మధ్యవర్తిత్వమును దాటి, రక్షణ అనుగ్రహించగలడు. పైగా, నజరేతు యేసునుండి క్రీస్తును విడదీసినపుడు ఒక సత్యం అర్థం అవుతుంది: దైవవాక్కు, దేవుని రహస్యమును విధితం చేయు వివిధ రూపాలకు, పలు అవతారాలకు (శివ, రామ, బుద్ధ, మహమ్మద్, యేసు.. ఇతరత్రా)

మిన్నగా ఉంటుంది, అద్భుతరీతిలో ఉంటుంది. రక్షణ క్రీస్తునుండి వస్తుంది అన్నప్పుడు, ఇది దైవవాక్కును సూచిస్తుంది. ఈ దైవవాక్కు దేవుని వ్యక్తం చేయు అనేక రూపాలలో ఇది ఒక అవతారం. ఇది ఒక ప్రత్యేకమైన లక్షణమును కలిగి ఉండలేదు కానీ, ఆత్మకు చెందినదై, ఆత్మ పరిధిలో ఉండు ఒక విషయమునకు సంబంధించినది. ఈ సందర్భంలో 'వాక్కు కేంద్రీకృతం' లేదా 'ఆత్మ కేంద్రీకృతం' అని కూడా పిలువగలం.

**పరస్పర సంబంధ బాహులత్వ విధానం:** అన్నీ మతాలు పరిపూర్ణత కోసం ప్రయత్నిస్తున్నాయి. ఏ ఒక్కటి కూడా దానిని సాధించలేక పోయాయి. అందుకే ఒక్కో మతం ఒక్కో రక్షణ మార్గంగా రూపుదిద్దుకుంది. అన్నీ విధానాలు ఒక అంశమునే అన్వేషిస్తున్నాయి: రక్షణ, దైవ రాజ్యం, శాంతి, న్యాయము. ఇక్కడ 'మధ్యవర్తిత్వం' ముఖ్యం కాదు, ఏ ఒక్కరి మధ్యవర్తిత్వమును అనుసరించడం లేదు. అందువలన ఇక్కడ కనిపించేది: రక్షణ కేంద్రీకృత విధానం మరియు రాజ్యకేంద్రీకృత విధానం. శాస్త్రాలు అనేకం ఉండవొచ్చు, మార్గాలు అనేకం ఉండవొచ్చు కానీ మతాల ప్రధాన గుణం ఒకటే: రక్షణ రాజ్యం కోసం పాటుబడడం, మానవాళి మంచి కోసం ప్రయత్నం చేయడం. ఇది ఒక గొప్ప స్థాన భ్రంశమును సూచిస్తుంది. ఇది క్రీస్తు కేంద్రీకృత విధానం నుండి మారి దైవ కేంద్రీకృత విధానంవైపు సాగుతుంది.

ఈ పై విధానాలన్నీ 'రక్షణ' అను ప్రశ్న చుట్టూ కేంద్రీకృతమై ఉన్నాయి. ఒక రక్షకుని గురించి ప్రస్తావించకుండా 'రక్షణ' గురించి ఆలోచిస్తే అది కేవలం 'రక్షణకేంద్రీకృత' విధానం గా కనిపిస్తుంది. దేవుని విశ్వ రక్షణ ప్రణాళిక (1 తిమోతి 2:4), క్రీస్తుని విశిష్ట మధ్యవర్తిత్వం (అ.కా. 4:12) - ఈ రెండూ అలాగే మిగిలిపోయాయి.

## 3. శ్రీసభ బోధనాధికారం

దశాబ్దాలుగా శ్రీసభ రక్షణ గురించి పలురకాల విధానాలను అన్వేషిస్తూనే ఉంది, అయితే ఏ ఒక్క విధానాన్ని 'విశ్వాస సత్యముగా' (dogmatic)

ప్రకటించలేదు. అందువలన శ్రీసభ ద్వారా రక్షణ అనునది ఎప్పటికీ చర్చించదగిన, ప్రశ్నించదగిన అంశమే. ఎందుకంటే, విశ్వజనీన రక్షణ ప్రణాళికను ఏవిధంగా కార్యరూపం దాల్చేలా చేయాలో కేవలం దేవునికి మాత్రమే తెలుసు. అయితే ఒక విషయాన్ని మాత్రం మనం బలంగా భద్రపరచగలం: దేవుడు తనను తాను లోకానికి ప్రత్యక్షపరచుకోడానికి క్రీస్తు మార్గాన్ని ఎన్నుకొని, ఆ మార్గాన్ని సువార్తా ప్రచారం ద్వారా సకల మానవాళికి తెలియజేయడానికి శ్రీసభకు ఆ అధికారాన్ని, ఆజ్ఞను ఇచ్చాడు. ఈ దృఢమైన నమ్మకం ద్వారా మనం శ్రీసభ బోధనాధికార పత్రాలను అంగీకరించగలం.

ద్వితీయ వాటికన్ మహాసభలో శ్రీసభ శాస్త్రాన్ని అధ్యయనం చేశారు. దానికొరకు క్రీస్తు శాస్త్రముపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి దాని ప్రత్యేకతను అనుసరించారు. ఇందులో భాగంగా 'శ్రీసభ వెలుపల రక్షణ లేదు' అను పూర్వపు ప్రకటనకు స్పష్టతను ఇచ్చారు. మొదటి మూడు శతాబ్ధాలలో దీనిని ఒక గొప్ప అవసరార్ధం వినియోగించారు. దీనికి ఒక చారిత్రకమైన అవసరం ఏర్పడింది. క్రైస్తవ నాయకులు తాము శ్రీసభనుండి దూరంగా వెళ్లిపోతున్నపుడు, ఇతరులతో సఖ్యతా జీవితమును విస్మరిస్తున్నప్పుడు, వారు అసత్య బోధలకు తప్పుడు సిద్ధాంతాలకు లొంగిపోయి విశ్వాసాన్ని కోల్పోతున్నప్పుడు వారిని హెచ్చరించి తిరిగి శ్రీసభలోనికి, క్రైస్తవ సంఘంలోనికి తీసుకొని రావడానికి ఈ నానుడి వినియోగించ బడింది. అయితే ఇది ఆనతి కాలంలో ఒక ప్రతికూల అర్ధాన్ని సంతరించుకుంది: దేవుని రక్షణ పొందాలంటే శ్రీసభ తప్పనిసరి. అందుకే, ద్వితీయ వాటికన్ మహాసభ, ఆ నానుడికి ఉన్న అసలైన చారిత్రక అర్ధాన్ని కాపాడుతూనే, క్రీస్తుని అంశాన్ని జోడించి, క్రీస్తు కేంద్రీకృత విధానంగా ఆ నానుడిని సవరించింది: క్రీస్తుకు బయట రక్షణ లేదు.

ఇతర మతాల గురించి నేరుగా మాట్లాడడం, వాటికి ఒక సానుకూల లక్షణమును ఆపాదించడం, వాటిలో కూడా 'వాక్య బీజాలు' అనగా సత్యము, అనుగ్రహము నాటబడి ఉన్నాయి అని గుర్తించడం, శ్రీసభ తన సువార్త పరిచర్యలో భాగంగా ఇతర మతాలలో దేవుని సన్నిధికి గుర్తుగా నిలిచే ఈ 'వాక్య బీజాల' ను అంగీకరించడం – ఇవి ద్వితీయ వాటికన్ మహాసభ పత్రాలలో గొప్ప మార్పును,

నూతన ఒరవడిని సంతరించుకున్నాయి. దీని ద్వారా, శ్రీసభ 'ఇతరులను బహిష్కరించడం' అను ద్వారమును మూసివేసి, అందరిని 'అంగీకరించి, కలుపుకోవడం' అను ద్వారమును తెరిచింది. అనగా, దేవుడు, తనకే తెలిసిన స్వంతమైన మార్గము ద్వారా, ప్రతి వ్యక్తిని ఆత్మ ద్వారా వివిధ రూపాల ద్వారా క్రీస్తుని తెలుసుకునేలా, కలుసుకునేలా చేస్తాడు అని శ్రీసభ విశ్వసించింది. ఒక విధంగా చెప్పాలంటే, దైవ కుమారుడు మానవ రూపం ధరించడం ద్వారా ప్రతి మానవునితో తనను తాను ఐక్యపరచు కుంటున్నాడు. పాస్కా పరమ రహస్యంలో పాలుపంచుకునే అవకాశాన్ని పరిశుద్ధాత్మ అందరికీ అనుగ్రహిస్తుంది అని మనం విశ్వసించాలి.

ఈ విశ్వాసం – శ్రీసభ ప్రబోధం – ద్వితీయ వాటికన్ మహాసభ ప్రబోధనం – తర్వాతి కాలంలో రెండవ జాన్ పౌలు పాలనలో చాలా ప్రాముఖ్యతను సంతరించుకొని ప్రతిధ్వనిస్తాయి. తనకు ముందున్న ఆరవ పౌలు గారి 'సంభాషణ' – 'సువార్తీకరణం' అను బోధనకు లోతైన భావాలను రెండవ జాన్ పౌలు ఏర్పరచాడు. ప్రముఖంగా తన ప్రధాన 'బోధనా పత్రాలు' (Encyclicals) అయినటువంటి 'మానవుల రక్షకుడు' (Redemptor Hominis 1979) క్రీస్తు శాస్త్రము గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేస్తుంది, 'రక్షకుని సువార్తాపరిచర్య' (Rdemptoris Missio 1990) సువార్తా సేవగురించి నిశితంగా అన్వేషిస్తుంది. క్రీస్తునుండి శ్రీసభ పరిచర్య జనిస్తుంది అని అంటాడు. మానవుడు క్రీస్తు రహస్యమును 'విస్మయంతో' చూస్తూ ఉన్నాడు, అటువంటి 'విస్మయం' నుండి శ్రీసభ పరిచర్య జనిస్తుంది (RH 10). అనగా, విస్మయం చెందు ఈ మానవునికి ఆ క్రీస్తు రహస్యమును అందించి దానిలో పలుపంచుకునే యోగ్యతను ఆత్మద్వారా కల్పించడం శ్రీసభ పరిచర్యకు పునాది (RH 12). అనగా, క్రీస్తుని కోణం నుండి, మానవుని మానవుని అవసరం నుండి ఉద్భవించు 'పరిచర్య', శ్రీసభ ఉనికికి, అవసరతకు, పరిచర్యకు మూలాలను వేస్తుంది. అనగా, శ్రీసభకు ఒక బాధ్యతను అప్పగిస్తుంది: మానవ రహస్యంపై క్రీస్తు రహస్యం కలిగిఉన్న ప్రభావమును గ్రహించి దానిని బోధించుటకు సిద్ధంగా ఉండాలి.

ఆ అంశానికి కొనసాగింపుగా, పరిపూర్ణతగా అవతరించిన మరో పత్రం 'రక్షకుని పరిచర్య' (1990). దేవుని ఆత్మ ప్రతి నరుని హృదయంలో కొలువై ఉంది. ఆ ఆత్మ వ్యక్తిగతంగా నరుల హృదయాలలో, సామాజికంగా మత సంఘాలలో 'వాక్య బీజాలను' నాటుతుంది. అందువలన ప్రతి నరుడు బహిరంగంగా ఏకైక విశ్వ రక్షకునికి చెందిన వ్యక్తిగా మారాలి (RM 28). ఇక్కడ మనకు క్రీస్తుని విశ్వజనీన మధ్యవర్తిత్వ పాత్ర కనిపిస్తుంది. ఇది ఆత్మ అనుగ్రహం ద్వారా విస్తరించబడుతుంది. ఇది ఒకవైపు సువార్తా అంగీకారమును తెలియజేస్తుంది, మరోవైపు అన్నీ మతాలలో ఉన్న దేవుని వాస్తవమైన రక్షణ సన్నిధిని సూచిస్తుంది. వారి వారి మతాలలో అవకతవకలు ఉన్నా, అసంపూర్ణతలు ఉన్నా, తప్పులు లోపాలు ఉన్నా, దేవుడు మాత్రం వీటికి అతీతంగా తన సన్నిధిని ఆత్మద్వారా 'వాక్య బీజాల' ద్వారా వారికి అందిస్తూనే ఉంటాడు. నిజానికి, దేవుని ఏకైక రక్షణ ప్రణాళిక క్రీస్తులో ఏర్పాటు చేయబడి, ఆత్మ విశ్వజనీన కార్యము ద్వారా ఇతర మతాలకు కూడా అపాదించబడింది, అందువలన అవి కూడా క్రీస్తు లేకుండా కాదు, క్రీస్తుతో సంబంధం కలిగి, 'రక్షణ మార్గాలు' గా భావించబడుతున్నాయి. ఇది సత్యసంపూర్ణత వైపు సాగు 'అన్వేషణకు', మతాలన్నీ 'ఒక పరస్పర పవిత్రీకరణ' వైపు సాగు ప్రయత్నమునకు దారి తీస్తుంది (RM 56). అటుపిమ్మట శ్రీసభ అన్యమతాలతో అనుబంధం గురించి, పరస్పర సహకారం, ప్రయాణం గురించి అనేక శ్రీసభ పత్రాలు వచ్చాయి.

మనం ప్రస్తావించవలసిన మరో పత్రం "యేసు ప్రభువు" (Dominus Iesus 2000). ఇది 'విశ్వాస సిద్ధాంత సంఘం' (Congregation for the Doctrine of Faith) ప్రకటన నుండి విడుదల అయ్యింది. ఇది 'క్రీస్తుని మరియు శ్రీసభ విశిష్టత రక్షణ విశ్వజనీనత' గురించి ప్రకటిస్తుంది. ఇది సాంప్రదాయ సిద్ధాంతమును మరోమారు ప్రకటిస్తుంది: 'క్రైస్తవ విశ్వాసం రాజీలేనిది'. ఈ రాజీ లేని క్రైస్తవ విశ్వాసమే వాస్తవానికి 'సువార్తా ప్రబోధమునకు, పరస్పర సంభాషణకు' మూలము. ఆ కాలంలో అపాయకరంగా దూసుకొస్తున్న కొన్ని అసత్య సిద్ధాంతాలకు సమాధానముగా 'క్రీస్తునందు దేవుని సంపూర్ణమైన,

ఖచ్చితమైన ప్రత్యక్షతను' ఈ పత్రము రూఢీగా ప్రకటిస్తుంది. ఇందులో రెండు సిద్ధాంతాలు బహిర్గతం అవుతున్నాయి: ఆదిలో వాక్కు చేపట్టు విశ్వజనీన క్రియ మనుష్యవతార వాక్కుతో కలిసి సాగుతుంది, మరియు ఆత్మ కార్యము కూడా యేసుతో కలిసి సాగుతుంది. అయితే ఈ పత్రము చాలా విమర్శలు ఎదుర్కొన్నది. వేదాంత శాస్త్ర సువిశాల అధ్యయనమునకు ఇది దారి తీసింది. ఇతర మతాల 'మధ్యవర్తిత్వ సహభాగం' (Participated Mediation) - క్రీస్తుని ఏకైక మధ్యవర్తిత్వంలో ఇతర మతాల సహపాలిభాగం, క్రీస్తునందు విశ్వాసం ప్రకటించని వారికి దేవుడు తనను తాను తెలియపరచుకొను 'మార్గం' (way) - ఈ రెండింటిని లోతుగా గ్రహించడం వేదాంతశాస్త్ర తక్షణ కర్తవ్యంగా మారింది.

కేవలం ఈ శ్రీసభ అధికార పత్రాలు మాత్రమే కాదు, సర్వమతసమ్మేళన సంభాషణకై శ్రీసభ పిలుపు, ప్రయత్నం గ్రహించవలసిన విషయం. శ్రీసభ స్వయంగా తన పాపుగారి క్రియాలద్వారా ఇతరమతాలను గుర్తించడంలో, గౌరవించడంలో, వారితో సంభాషించడంలో ఎంత చొరవ చూపుతుందో అర్ధం అవుతుంది. 1986 లో అస్సిసీ సమావేశంలో రెండవ జాన్ పౌలు పాపుగారు అన్ని మతాలను ఒక చోట చేరేలా – 'సమిష్టి ప్రార్ధన' కై పిలుపునిచ్చాడు. 2011 అక్టోబర్ లో పదహారవ బెనెడిక్ట్ పాపుగారు అన్ని మతాల వారిని 'కలిసి ధ్యానించుటకు, సంభాషించుటకు, ప్రపంచ శాంతి న్యాయం కోసం ప్రార్ధించుటకు' పిలుపునిచ్చాడు. అంతేకాదు, పాపుగారు రోమ్ నగరంలోని యూదామత దేవాలయమును సందర్శించడం, దమాస్కు లోని ఇస్లాం మోస్కు ను సందర్శిండం ఈ ప్రయత్నంలో భాగాలే. ద్వితీయ వాటికన్ మహాసభ అనంతరం ఈ శ్రీసభ ప్రబోధనాలు, కదలికలు ఒకవైపు సాంప్రదాయ విశ్వాసమును సంరక్షిస్తూనే, మరోవైపు నూతన విషయాలవైపు, నూతన విధానాల వైపు, నూతన కదలికలతో ముందుకు సాగుతూ దేవుడు ఈ ప్రపంచానికి అందించే ఆ రక్షణ సందేశాన్ని ప్రకటించడంలో అలుపులేక కదులుతుంది. ఆ రక్షణ సందేశమే: దైవకుమారుడైన యేసుక్రీస్తు నిజమైన రక్షకుడు. అంతేకాదు, క్రీస్తు రక్షణ సన్నిధిని గ్రహించి, ప్రతి మనిషి హృదయంలో పరిశుద్ధాత్మ చేపట్టు క్రియను అనుసరించి, ఆ క్రీస్తుని రక్షణ కార్యంలో 'అందరిని

మిళితం' చేసేలా శ్రీసభ ఇతర సంస్కృతులవైపు, మతాల వైపు, క్రైస్తవ సహోదర సంఘాలవైపు తన ప్రయాణం కొనసాగిస్తూనే ఉంది.

## 4. యేసు ఆధ్యాత్మిక అనుభూతి - ఈ విశ్వాస ప్రబోధకు ఆధారం

క్రీస్తుతత్వమును అనుసరించి, త్రియేక దేవునిలోని 'సంఘ జీవన' సుగుణాన్ని అనుసరించి శ్రీసభ తన బోధనలను ప్రకటించవలసిన సమయం ఆసన్నమైంది. యేసు ఉద్దేశము, ఉపదేశము, ఉనికిని పరిశోధించి, ఆత్మ వలన ఆయన నడిపింపబడిన విధానమును పరిశీలించి, యేసుని 'స్వీయ ఆధ్యాత్మిక అనుభూతిని' పరిగణలోనికి తీసుకుంటే రక్షకుడైన క్రీస్తుకు, ఇతర మతాలకు మధ్య ఉన్న 'సంబంధం' అర్థం అవుతుంది. కాబట్టి మన ప్రబోధన 'యేసుని స్వీయ అవగాహన, అనుభూతి' నుండి ప్రారంభం కావాలి. యేసు తన ఆధ్యాత్మిక అనుభూతిలో త్రియేక దేవుని చారిత్రాత్మకంగా ప్రత్యక్షపరచాడు. దీనినే ఆది విశ్వాస ప్రమాణము నూతన నిబంధన సాక్ష్యమునుండి గ్రహించి మనకు అందించింది. అనగా, క్రీస్తు రక్షణ సకల మానవాళికి అనుగ్రహించబడింది అని శ్రీసభ అనాదినుండి విశ్వసించింది, ప్రకటించింది. అయితే ఇప్పుడు ఇతర మతాలు కూడా కేవలం వారి సిద్ధాంతపరంగా మాత్రమే కాదు, అవికూడా 'ఆధ్యాత్మిక అనుభూతులే' అని విశ్వసించి, ప్రకటించినపుడు, మరి వారి ఆధ్యాత్మిక అనుభూతికి, యేసు ఆధ్యాత్మిక అనుభూతికి మధ్య ఉన్న సంబంధం ఏంటి, వ్యత్యాసం ఏంటి అని అధ్యయనం చేయాలి. అన్ని మతాల 'ఆధ్యాత్మిక అనుభూతులను' యేసు అనుభూతితో ఒకటిగా చేసి - అన్ని సమానమే, అన్ని అర్థవంతమైనవే, అన్ని సమానంగా విశ్వసించ వలసినవే అని తేలికగా తీసుకుందామా? లేదా, యేసు ఆధ్యాత్మిక అనుభూతిని ఒక ప్రత్యేకమైన, ఒక విశిష్ఠమైన అనుభూతిగా భావించి, త్రియేక దేవుడు అందించు సర్వజనీన రక్షణ యేసుని అనుభూతిలో సార్థకం అవుతుంది అని విశ్వసించి, ఇతర మతాల 'ఆధ్యాత్మిక అనుభూతులకు' ఇదే ఒక ఆధారము అని ప్రకటించుదామా?

ఇక్కడ ఒక నిర్ణయాత్మక సమస్య ఎదురవుతుంది: విశిష్ఠమైన ప్రత్యేకమైన చారిత్రాత్మక సంఘటనకు దాని విశ్వజనీన ప్రభావానికి సంబంధం ఏమిటి? ఇంకా లోతులోకి వెళ్తే 'సత్యము' గురించిన ఒక భావన కలుగుతుంది. తత్వవేత్తల, వేదాంతవేత్తల కోణం నుండి విశ్వజనీన గుణం కలిగిన సత్యమును ఏవిధంగా అర్థం చేసుకోగలం? క్రైస్తవ సాక్షాత్కారమును కాపాడుకోవాలంటే మనం ఒక నిజాన్ని దాటి పోలేము: సత్యము అనగా ఒక మాట కాదు, మనిషి, విశ్వజనీనతను వినాశనం చేయక, ఆ సత్యానికి ఒక ఆధారముగా, ఒక వెన్నుముకగా నిలిచే ఒక వ్యక్తి. అనగా, సత్యము ఒక ఆలోచన కాదు, యేసుక్రీస్తునందు చోటుచేసుకున్న మానవావతరం, పాస్కాపరమరహస్యం అను ఒక చారిత్రాత్మక సంఘటన. ఈ సంఘటనలో యేసుక్రీస్తు ద్వారా దేవుడు తననుండి తాను వెలుపలకి వచ్చి 'ఇతరుడు' గా మారుతున్నాడు, తనను తాను 'రికత్తుని' గా చేసుకొని ఇతరుల ప్రేమకై ఎదురుచూస్తున్నాడు. ఇది 'పరస్పర వైరుధ్య వైఖరి': ఒకవైపు 'మారని', 'మారలేని', 'మారకూడని' దేవుడు, మరోవైపు 'మారుతున్న', తనను తాను 'మార్చుకున్న', మనిషిగా మారిన దేవుడు. తన స్వీయ ఆవిష్కరణంలో కుమారుని 'శరీరం' ద్వారా దేవుడు 'స్వచ్ఛందంగా, స్వీయ సమర్పణగా' తన రూపమును తెలియజేస్తున్నాడు. ఈ చారిత్రాత్మక స్వీయ ఆవిష్కరణ ద్వారా ఒక నూతన బంధానికి తెరలేచింది: సంపూర్ణమైన, శాశ్వతమైన దేవుడు, అసంపూర్ణమైన అశాశ్వతమైన మానవునితో ఒక క్రొత్త 'సంబంధమును' నిర్మిస్తున్నాడు. ఈ బంధము భవిష్యత్తులో, తుదిపరిపూర్ణతలో 'సమస్తము క్రీస్తుద్వారా దేవునిలో ఐక్యం' కావడం వరకు ఈ చారిత్రాత్మక సంఘటన యొక్క ప్రభావము సాగుతూనే ఉంటుంది. అనగా, ఈ చారిత్రాత్మక మనుష్యవతార–పాస్కా సంఘటన క్రీస్తుశాస్త్రము యొక్క విశిష్ఠతను, విశ్వజనీనతను సూచిస్తుంది.

యేసు తన చారిత్రాత్మక ప్రత్యేకతను దాటుతున్నాడు: యేసు స్వయంగా తన చరిత్రను దాని ముందుకు వెళ్తున్నాడు, విశ్వజనీన రక్షకునిగా ఆవిర్భవిస్తున్నాడు. ఇక్కడ కొన్ని ఆలోచనలు మన మదిని మధించగలవు.

**గోచరమైన స్వభావము - స్వీయ అవగాహన:** ఒకవైపు మనకు గోచరమైన నజరేతు యేసు కనిపిస్తున్నాడు, ఈ యేసు అగోచరమైన దేవుని కుమారుడిగా, రక్షకుడుగా ఆవిష్కరించుకుంటున్నాడు. ఈ అగోచరమైన 'దేవుని కుమారుని సత్యము', గోచరమైన 'నజరేతు యేసుని' తో సంబంధం కలిగి ఉంది. ఈ గోచరమైన సత్యమును, అగోచరమైన సత్యమునుండి వేరు చేయలేము. అలా వేరు చేస్తే సత్యము సంపూర్ణం కాదు. కాబట్టి ఈ చారిత్రాత్మక యేసుని 'స్వీయ ఆధ్యాత్మిక అనుభూతిని', అందులోని ఆయన 'స్వీయ అవగాహన' ను గ్రహించాలి. ఇది నూతన నిబంధన ద్వారా మనకు తెలుస్తుంది. ఇక్కడ యేసు తనను తాను ఏవిధంగా 'అర్థం చేసుకుంటున్నాడో', తాను ఏవిధంగా దేవుని 'ఆధ్యాత్మిక అనుభూతిలో' తన ఉనికిని, తన వ్యక్తిత్వమును, తన కర్తవ్యమును తెలుసుకుంటున్నాడో తెలుస్తుంది. తనను తాను 'మనుష్యకుమారుని' గా ఒకవైపు ప్రకటిస్తూనే, తనను తాను దేవునిగా, దేవుని కుమారునిగా ఆవిష్కరించు కుంటున్నాడు. రెండు భావనలు దీనికి సాక్ష్యం కాగలవు: యేసు 'ప్రభువు', దేవుడు ప్రేమ. ఇది శ్రీసభ విశ్వాసం. మానవునిగా జన్మించి, మరణించి, ఆత్మలో పునరుత్థానమైన క్రీస్తుని 'తండ్రితో పుత్రత్వ బంధము', 'స్వీయ అనుభూతి' ఈ విశ్వాసానికి ఆధారముగా ఉంది.

తన స్వీయ అనుభూతిలో యేసు తనను తాను తండ్రికి (అబ్బా) కు పరిపూర్ణ విధేయతలో సమర్పించుకుంటున్నాడు. ఇది ఆయన 'రిక్త' స్వభావము సూచిస్తుంది. తన తండ్రితో, మానవాళితో ఎటువంటి సంబంధము కలిగి ఉన్నదో యేసు గ్రహిస్తున్నాడు. ఈ స్వీయ అవగాహనయే శిష్యులలో విశ్వాస బీజముగా నాటుకుంది. అంతకంటే మిన్నగా, యేసు తన 'స్వేచ్ఛలో' తనను తాను తెలుసుకుంటున్నాడు, నిర్ణయించుకుంటున్నాడు, ఒక కార్యము వైపు అడుగులు వేస్తున్నాడు. ఈ కార్యము 'ఉత్థాన సంఘటన' తో పరిపూర్తి అవుతుంది. ఈ స్వీయ అవగాహణలో, ఈ స్వీయ సమర్పణలో, ఈ స్వేచ్ఛాపూరిత విధేయతలో యేసు తనను తాను మరణానికి అప్పగించుకుంటున్నాడు, ఉత్థానాన్ని అంగీకరిస్తున్నాడు. ఈ స్వీయ అనుభవంలో 'ప్రతి ఆధ్యాత్మిక అనుభూతిని', 'ప్రతి మానవుని అనుభూతిని' తనలోనే జీవిస్తున్నాడు. అనగా, తాను తన మతమైన

‘యూదాతత్వము’ ను దాటి, తన చారిత్రక పరిధిని దాటి, ప్రతి మానవుని అనుభూతిలోనికి ప్రవేశిస్తున్నాడు, ‘తనలో’ సకల మానవాళి రక్షణ ప్రభావమును ఇముడ్చుకున్నాడు. ఈ స్వీయ అనుభూతి ద్వారా యేసు ఇతర మతాలలోని ‘ప్రతి వ్యక్తి’ స్వీయ, ఆధ్యాత్మిక అనుభూతిని తనలో మోస్తున్నాడు. కాబట్టి యేసు రక్షణ విశిష్టమైనది, విశ్వజనీనమైనది.

**యేసుక్రీస్తులో పరిపూర్ణమైన దేవుని ప్రేమ:** యేసు ప్రేమయై ఉన్నాడు. ప్రేమ దేవుడు. కావున యేసు దేవుడై ఉన్నాడు. ఈ ‘ఉత్థాన సంఘటన’ రెండు అంశాలను తెలియజేస్తుంది. ఒకటి, ఇది తండ్రితో కుమారునికి ఉన్న నమ్మకము లేదా ‘విడిచిపెట్టబడడం’ అను సంబంధమును బహిరంగ పరుస్తుంది, పరిపూర్ణం చేస్తుంది. రెండు, తనతండ్రితో తనకు ఉన్న అనుబంధ గుణమును, లక్షణమును మనకు పంచుతుంది: అదే పరిశుద్ధాత్మ. ఇక్కడ యేసు ‘దేవునిగా’, అనగా ‘రక్షణ ప్రేమ’ గా ఉండు ఆ తత్వము, స్థితి ఆత్మద్వారా బహిర్గతం అవుతుంది, అది మనకు అనుగ్రహించబడుతుంది. తనను తాను పరిత్యజించుకోడంలో యేసు ఆత్మలో ‘తండ్రితో ఉండు’ స్థితిని పరిపూర్తి చేస్తున్నాడు. అనగా, తనను తాను ‘ఇతరునిగా’ మార్చుకొని, తండ్రికి ఒక బహుమానంగా అర్పించుకుంటున్నాడు.

ఈ ‘ఉత్థాన శ్రమలో/సంపూర్ణతలో యేసు తనకున్న ‘ఇశ్రాయేలు ఉనికిని’ వదులుకుంటున్నాడు, అందుకే యెరుషలేము గోడల ‘వెలుపల’ మరణిస్తున్నాడు, ఈ మహెూన్నత ప్రేమలో అందరిని తనవైపు ఆకర్షించడానికి (యోహాను 12:32) తాను అందరికి అందుబాటులో ఉంటున్నాడు. ఒకవైపు ఒక యూదునిగా (యూదా ఉనికిలో) గేత్సమని తోటలో ‘తండ్రి’ ని పిలుస్తున్నాడు, గోల్గోత కొండపై ‘ఏలోయి’ గా కేకలు పెడుతున్నాడు. మరోవైపు సిలువవేయబడి సజీవునిగా లేచిన వ్యక్తిగా తాను తన ‘రిక్తత్వ’ అనుభూతిని పొంది, తనను తాను పోగొట్టుకోడానికి, తనను తాను తిరిగి పొందడానికి పూనుకున్నాడు. ఈ విధంగా మతమునకు సంబంధించినా, లేకపోయినా ప్రతి మానవునికి ఎదురయ్యే ‘అనుభూతికి’ ఒక సమాధానముగా నిలుస్తున్నాడు. యేసుని ఈ స్వీయ ఆధ్యాత్మిక అనుభూతి శ్రీసభ స్వభావానికి, సందేశానికి మూలముగా ఉంది. శ్రీసభ దీనినే ప్రకటించాలి. క్రీస్తులోని

ఈ స్వభావము చాల్సన్ విశ్వాస ప్రమాణంలో, ప్రకటనలో కనిపిస్తుంది: ఆయన మనిషిగా జన్మించి, శ్రమలు పొంది, మరణించి, ఉత్థానమై, తండ్రి కుడి ప్రక్కన కూర్చొని ఉన్నాడు. ప్రతి మనిషిలోని ఆధ్యాత్మిక చింతన, శారీరక శ్రమలు, మానసిక వేదన, దేవునియందు విశ్వాసం 'యేసుని అనుభూతి' లో పరిపూర్ణమయ్యాయి. అందుకే యేసుని రక్షణ విశిష్టమైనది, విశ్వజనీనమైనది.

## ముగింపు:

యేసు ఆధ్యాత్మిక అనుభూతి ఆయన చారిత్రాత్మక సత్య సంఘటనకు ఒక సాక్ష్యం కాలగదు. ప్రతి కాలములోనూ, ప్రతి యుగములోనూ, ప్రతి సంస్కృతిలోనూ, ప్రతి మతములోనూ, ప్రతి మనిషిలోనూ సంభవించు ఆధ్యాత్మిక విశ్వాస అనుభూతికి యేసు ఘటన ఒక మార్గమును, ఒక మర్మమును చూపుతూ, అది ప్రతి మానవునికి ఒక ఆధ్యాత్మిక ఆధారము, అవసరము అవుతుంది. కాబట్టి, యేసు ఆధ్యాత్మిక అనుభూతి కేవలం 'ఉన్నతమైన' మరో దశకు (transcendental) సంబంధించినది మాత్రమే అని మనం భావించలేము, అది యేసుని స్వీయ చారిత్రక, వర్తమాన, నేటి పరిస్థితికి (existential) సంబంధించినది అని అర్థం అవుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ యేసుని ఆధ్యాత్మిక అనుభూతి ఒక సందర్భం, అనవసర, ఊహాజనిత, అనుచితమైన అనుభూతి కాదు. ఇది దైవకుమారుడైన, జన్మించి జీవించి మరణించి ఉత్థానమైన యేసునకు సంబంధించిది: అందుకే అది ప్రతి ఆధ్యాత్మిక అనుభూతికి ఒక ఖచ్చితమైన ఆధారం అవుతుంది. ఈ యేసుని ఆధ్యాత్మిక అనుభూతి 'మధ్యవర్తిత్వం' ద్వారా ప్రతి మనవునడు దేవుని కలుసుకొను అవకాశమును పొందుతున్నాడు. చివరి వాక్యంగా ప్రకటించాలంటే, ఈ నిర్ణయాత్మకమైన 'ఏకమైన' ప్రత్యేకమైన విశిష్టమైన యేసుని ఆధ్యాత్మిక అనుభూతిలో ప్రతి వేరే విశ్వాస అనుభూతి తన వ్యత్యాసమును, తన లక్ష్యమును చేరుకుంటుంది.

శ్రీసభ యేసు రక్షణను ఒక విశిష్టమైన సంఘటనగా ప్రకటించు క్రమములో, యేసుని రక్షణ విశ్వజనీనమైనదిగా, మానవజాతినంతటిని, ఇతర మతాల

విశ్వాసమును ప్రభావితం చేయగల సామర్థ్యం కలిగిన సత్యముగా ప్రబోధించు క్రమములో, అన్యమతాలతో కలసి సత్యాన్వేషణకై సాగు ప్రయాణంలో, తన వంతు 'విశ్వాస సందేశము' గా ఈ యేసుని 'స్వీయ ఆధ్యాత్మిక అనుభూతిని' వ్యక్తం చేయాలి. యేసు ఏవిధంగా తన 'యూదామత పరిధిని' దాటి బయటకు వచ్చి, అందరి విశ్వాసానుభూతికి ఆధారమై ఉన్నాడో, శ్రీసభ సాహిత్యం ఇతర మతాలతో ఇటువంటి సత్యమైన, స్వచ్ఛమైన, భేషజాలు లేని ఒక సంబంధమును కలిగి ఉంది. ఆవైపుగా పయనిస్తూ రక్షకుడైన యేసుని విశిష్ఠతను, విశ్వజనీనతను ప్రకటించాలి.

# విశ్వాస ప్రమాణంలో క్రీస్తు శాస్త్రం



బ్రదర్ శీలం ప్రిన్స్ జేవియర్

నూతన నిబంధనలో యేసు మాటలు, క్రియలు, అద్భుతములు, శ్రమలు, మరణము, ఉత్థానము కనిపిస్తాయి. వీటితో పాటు ఆయన ఉనికికి ఆయన పనికి సంబంధించిన ప్రశ్నలు, స్పందనలు, ప్రకటనలు కూడా కనిపిస్తాయి. అతి ప్రాచీనమైన అపోస్తలుల విశ్వాస ప్రమాణము 'క్రీస్తు శాస్త్రము' నకు, క్రీస్తు సత్యమునకు చెందినది. అది మూడు క్రోడీకరించిన విశ్వాస ప్రకటనలలో గోచరమవుతుంది: యేసు 'క్రీస్తు' (అ.కా. 2:36, 10:9, కొలొస్సీ 2:6), యేసు 'ప్రభువు' (1 కొరింథీ 12:3; రోమీ 10:9; అ.కా. 2:36; ఫిలి 2:11), మరియు యేసు 'దైవకుమారుడు' (అ. కా. 9:20, 13:13; రోమీ 1:4; హెబ్రీ 4:14). వీటిలోని కొన్ని ప్రకటనలు దైవార్చన క్రమంలో ఉద్భవించాయి. కాబట్టి నూతన నిబంధంలో విశ్వాస ప్రమాణమైన, దైవార్చన పరమైన 'యేసుని' చూడగలం. ఈ విశ్వాసపు పునాది మీదనే యేసు-సంఘటన ఒక రక్షణ చరిత్ర కేంద్రంగా నిర్మించబడి ఉంది (1 కొరింథీ 15:3-4; ఫిలి 2:6-11; 1 తిమో 3:16).

**ఆపోస్తోలిక శ్రీసభలో - విశ్వాస ప్రమాణం:**

ఆపోస్తోలిక శ్రీసభ జీవితంలో త్రియేక దేవుని యందు విశ్వాసము ప్రధానమైనది. ఇది క్రీస్తు స్వభావమునకు దైవరాజ్య విస్తరణకు సంబందించినది. ఈ 'త్రియేకదేవుని విశ్వాస ప్రమాణము' మనకు మత్తయి సువార్తలో స్పష్టంగా కనిపిస్తుంది (28:19-

20). ఇది అపోస్తుల త్రిత్వదేవుని ప్రబోధమునకు ఏకీభవిస్తుంది (ఎఫెసీ 1:3-14). వారి దైవార్చన క్రమములో భాగంగా 'జ్ఞానస్నాన' సందర్భంలో త్రియేక దేవుని యందు - అనగా పిత, పుత్ర, పరిశుద్ధాత్మ నామమున - విశ్వాసమును ప్రకటిస్తారు.

ఈ త్రియేకదేవునికి చెందిన క్రీస్తు తత్వము కల్గిన విశ్వాస ప్రమాణము జ్ఞానస్నానంలో ఒక నూతన జీవన ప్రారంభ పునాదిగా రెండవ శతాబ్ధంలోనే యిరెనియుస్ అభివర్ణిస్తాడు. ఈ ప్రమాణంలో పరిశుద్ధ గ్రంథ ఆనవాలు కనిపిస్తున్నాయి అని అతనాసియుస్ అంటాడు. ఈ విశ్వాస ప్రమాణము 'పరిశుద్ధ గ్రంథ సంగ్రహము' అని ఐదవ శతాబ్ధంలో పునీత అగుస్తీను అంటాడు. అనగా, విశ్వాస ప్రమాణంలోని క్రీస్తువే, దైవార్చనలో క్రీస్తుగా, పరిశుద్ధ గ్రంథంలో క్రీస్తుగా మనం గ్రహించాలి.

ప్రాచీన విశ్వాస ప్రమాణము రెండు అవగాహన విధానాల నుండి ఉదయిస్తుంది: ఒకటి - త్రిత్వదేవుని యందు విశ్వాసం నుండి, రెండు - క్రీస్తు తత్వం నుండి. ఈ రెండు నూతన నిబంధనలో బహిర్గతం అవుతాయి. అన్ని విశ్వాస ప్రమాణాలు దాదాపు ఒకే క్రమముతో, ఒకే భావముతో 'రక్షణ ప్రణాళిక' ను ఆధారం చేసుకొని ప్రకటించబడినవే. పైన సూచించబడిన మూడు ప్రధాన ప్రకటనలు వివిధ కాలాలలోని చరిత్రను, పరిచర్యను చూపిస్తున్నాయి: సృష్టిని తండ్రి కార్యముగా, రక్షణను క్రీస్తు కార్యముగా, పవిత్రీకరణను పరిశుద్ధాత్మ కార్యముగా ఇవి సూచిస్తున్నాయి. అనగా, రక్షణ చరిత్ర తండ్రిచే సంకల్పించబడింది, క్రీస్తు సంఘటనతో సంపూర్ణం కావించబడింది, ఆ ఫలాల ప్రభావము శ్రీసభలో పరిశుద్ధాత్మ పనిచే ప్రభలం అవుతుంది.

**ఆపోస్తోలిక శ్రీసభ అనంతరం - విశ్వాస ప్రమాణం:**

ఆపోస్తోలిక విశ్వాస ప్రమాణంలో పన్నెండు ప్రకటనలు ఉంటాయి. ఇది అపోస్తుల సంఖ్యను బట్టి ఉంది అని భావించవచ్చు. దీనిలో వారి విశ్వాసము, అందుబాటులో ఉన్న ప్రాచీన విశ్వాస పత్రాల ప్రభావము కనిపిస్తుంది.

## నిషేయా సమావేశం (Nicea-325):

అలెక్సాండర్ మేత్రాణులు 'పిత పుత్రులు శాశ్వతంగా ఉన్నారు' అని అంటాడు. దానికి వ్యతిరేఖంగా ఏరియుస్ అను ఐగుప్తు గురువు 'పుత్రుడు ఏమిలేమినుండి సృజింపబడినవాడు' అని అంటాడు. ఈ విరుద్ధ భావనలకు సమాధానముగా అనేక సమావేశాలు జరిగాయి. అందులో ముఖ్యంగా నిషేయా సమావేశం (homoousios) తండ్రితో ఏక స్వభావము – అను పదమును పొందుపరచి యేసు క్రీస్తు దివ్యత్వానికి తండ్రికి మధ్య ఉన్న సంబంధమును ఎరుకపరచింది. మానవ రక్షణ కోసం తండ్రి దేవుని శాశ్వత వాక్కు/జ్ఞానం/పుత్రుడు, తండ్రి దేవుని దివ్య జీవితంలో సంపూర్ణ సహభాగం కలిగినవాడు, శరీర ధారియైనాడు. మానవ అశాశ్వతమైన పరిస్థితులకు, పాపానికి తాను తాను అప్పగించుకున్నాడు. దీని మూలమున మనలను దైవీకజీవితానికి పరిచయం చేయాలనుకున్నాడు. యేసుని మానవ శరీరం, అసంపూర్ణత, శ్రమలు, రక్షణాయుత విధేయత – ఆయన దైవత్వానికి రెండవ దశ కాదు. అవి అనిర్వచనీయమైన, క్రమబద్ధమైన ఆయన 'రిక్తత్వము' నకు నిదర్శనములు. దీని ద్వారా దైవ వాక్కు మానవ అవకాశములను తీసుకుంటుంది. దైవత్వమును తగ్గించడం కాదు గాని, మానవత్వమును మార్చుడానికి, దైవాజీవనమును అనుగ్రహించడానికి దైవవాక్కు అలా చేసింది. క్రైస్తవ రక్షణ అంటే అదే: యేసుని మానవత్వంతో ఏకమవడం, తద్వారా ఆయన దైవ జీవితంలో పాలుపంచుకోవడం. అందుకే తండ్రితో పాటు, కుమారునికి కూడా ఆరాధన అందించబడుతుంది.

## కాంస్టంటినోపుల్ సమావేశం (381):

క్రీస్తుతత్వమునకు సంబంధించి ఈ సమావేశము మూడు అంశాలను వెలికితీసింది. మొదటిది: పరిశుద్ధాత్మను ప్రభువుగా, జీవదాతగా, తండ్రినుండి వేంచేయువానిగా, తండ్రి కుమారులతో కలిపి ఆరాధింపబడువానిగా, మహిమపరపబడువానిగా, ప్రవక్తలద్వారా మాట్లాడిన వానిగా అభివర్ణించడం. ఇది కూడా నిషేయా సమావేశం నుండి 'homoousios' (ఏక స్వభావము) అను పదమును తీసుకొని,

పరిశుద్ధాత్మను ఒక వ్యక్తిగా గ్రహించి, ఆయనకు సంపూర్ణ దైవత్వమును ఆపాదించడం. ఈ విశ్వాస ప్రమాణంలో తండ్రిని, కుమారుని, పరిశుద్ధాత్మను ఒకే స్వభావం కలిగిన ముగ్గురు వేరు వేరు దివ్యవ్యక్తులుగా పేర్కొంది. రెండవది: క్రీస్తు రాజ్యమునకు అంతమే లేదు అను ప్రకటనం. నిషేయా విశ్వాస ప్రకటన ప్రధానాంశం – తండ్రి కుమారులు శాశ్వతంగా సహవాసులు. వారి అంతర్గత జీవితంలో ఇద్దరు సరిసమానులు, ఎటువంటి తేడాలు లేవు. కాబట్టి 'ద్విత్వము' లేదు, 'అనేకత్వము' లేదు. తేడా కనిపించేది కేవలం దేవుని 'సృజనాత్మక కార్యంలో' మాత్రమే. వాక్కు వాక్కుగా, తండ్రి తండ్రిగా వేరువేరుగా కనిపించేది కేవలం 'బహిర్గత' కార్యంలోనే. ఈ వ్యత్యాసము వారి 'స్వీయ ప్రత్యక్షత' లో కనిపిస్తుంది. ఈ తండ్రికి, వాక్కు మధ్య ఉన్న ఈ వ్యత్యాసము 'మనుష్యావతారం' లో స్పష్టంగా తెలుస్తుంది. కాబట్టి మానవ రక్షణ యేసుని మనుష్యవాతరం తిరిగి ఆయన దైవత్వమును చేరుకోవడంలో పరిపూర్తి అవుతుంది. ఆయన రాజ్యమునకు అంతమే ఉండదు అంటే, ఆ రాజ్యము 'వాక్కు దేవుని' రాజ్యముగా మారుతుంది అని అర్థం (1 కొరింథీ 15:28). ఈ ప్రకటన ద్వారా కాంస్టంటినోపుల్ సమావేశం ఒక సత్యమును విదితం చేస్తుంది – యేసుని మానవత్వమునకు దైవత్వమునకు నడుమ విడదీయలేని అనుబంధం ఉంది. మూడవది: అపోల్లినారిస్ సిద్ధాంతమును ఖండించడం. శాశ్వతంగా తండ్రి కుమారుడు పరిశుద్ధాత్మ ఒక స్వభావంలో లేరు, వారు వేరు వేరు స్వభావములు కలవారు అని, అందుకే వాక్కుని దైవత్వానికి యేసుని మానవత్వానికి మధ్య ఒక కొనసాగింపు లేదు అని, దీనివలన ఇక్కడ 'ఇద్దరు కుమారులు' కనిపిస్తారు అని అపోల్లినారీస్ అభిప్రాయపడ్డాడు. ఈ అభిప్రాయమును కాంస్టంటినోపుల్ సమావేశం బహిష్కరించింది.

## ఎఫెసుస్ సమావేశం (431):

మరియకు ఎటువంటి గౌరవాన్ని అందించాలి అనేది ఈ సమావేశంలోని ఒక ప్రధానమైన అంశం. అయితే ఇది మాత్రమే కాదు. క్రీస్తుశాస్త్రము గురించి ప్రబోధపరమైన, దైవార్చనపరమైన అంశాలు – దైవత్వము, రక్షణము,

దివ్యసతప్రసాదం – ముఖ్యాంశాలు. క్రీస్తుశాస్త్రంలో భాగంగా సిరిల్ మరియు నెస్తోరియస్ ఇద్దరూ కూడా యేసుక్రీస్తు సంపూర్ణ మానవుడని, సంపూర్ణ దేవుడని అంగీకరించారు. ఇద్దరు 'యేసు క్రీస్తు' అను బిరుదును 'తండ్రి దేవుని శాశ్వత దైవ కుమారుడు యేసు మానవత్వంతో ఐక్యమై ఉన్నాడు' అను అర్థంలో స్వీకరించారు. అయితే వీరి ఇద్దరి నడుమ వున్న 'విభేదము', ఈ 'మానవత్వం దైవత్వం మధ్య ఎటువంటి, ఏ స్థాయి కలయిక ఉంది' అనే విషయంలో బహిర్గతం అవుతుంది. నెస్తోరియస్ క్రీస్తును 'ఇద్దరు వ్యక్తులు' గా విభజించాడు: మానవుడు, దేవుడు. ఇలా విభజించడం వలన క్రీస్తులోని 'దైవ వాక్కు' స్థాయిని, మహోన్నతను తగ్గిస్తున్నాడు. యేసులోని మానవత్వాన్ని కేవలం ఒక సాధనంగా మాత్రమే చిత్రీకరిస్తున్నాడు. ఈ విభజన వలననే అతడు మరియ 'దేవుని తల్లి' కాదు అని ప్రకటిస్తున్నాడు. సిరిల్ దీనికి సమాధానముగా యేసుక్రీస్తులోని దైవత్వం, మానవత్వం పరిపూర్ణంగా ఒకే దైవవ్యక్తిలో ఒకటిగా ఉన్నాయి అని భావించాడు. యేసుక్రీస్తును 'ఇద్దరిగా' విడదీయలేమని, అలా విడదీయడం వలన ఆయన దైవత్వాన్ని అవమాన పరుస్తున్నామని, ఆయన ఒకే దైవవ్యక్తి కాబట్టి, ఆయనలో దేవుణ్ణి, మానవుణ్ణి వేరుచేయడం సరియైనది కాదు కాబట్టి, మరియ దైవ మానవుడైన యేసుకు తల్లి కాబట్టి ఆమె 'దేవుని తల్లి' అని దృవీకరిస్తున్నాడు.

## చాల్సేదన్ సమావేశం (451):

ఈ సమావేశంలో క్రీస్తు తత్వమునకు సంబంధించిన చర్చ మరోసారి తీసుకొనబడింది. ముఖ్యంగా యేసుక్రీస్తులోని 'ద్వైత తత్వ కలయిక' ను సూచించడానికి పదప్రయోగాలను చేశారు. యేసుక్రీస్తును ఒకే దైవవ్యక్తిగా గ్రహించడానికి 'prosopon' (వ్యక్తి) అను పదమును, ఆయనలోని రెండు స్వభావముల ఆవిభజనతను గ్రహించడానికి 'hypostatis' (స్వభావ కలయిక) అను పదమును వాడారు. పిత పుత్ర పరిశుద్ధాత్మల కలయికను సూచించడానికి 'consubstantial' (స్వభావ సమానత్వం) అను పదమును వాడారు. అందుకే యేసుక్రీస్తు 'దైవత్వంలో' తండ్రితో సమానత్వమును కలిగియున్నాడు, 'మానవత్వం'

లో మనతో సమానత్వం కలిగి ఉన్నాడు. సమావేశ పండితుల సారాంశమును తెలుసుకుందాం:

సమావేశంలోని విశ్వాస పెద్దలను అనుసరించి మనమందరం ఏక స్వరముతో మన విశ్వాసమును ప్రకటిద్దాం: దేవుని ఏకైక కుమారుడు, మన ప్రభువు యేసుక్రీస్తు, దైవత్వంలో పరిపూర్ణుడు - మానవత్వంలో పరిపూర్ణుడు, నిజమైన దేవుడు - నిజమైన మానవుడు, హేతుబద్ధ ఆత్మను - శరీరమును కలిగినవాడు, దైవత్వంలో తండ్రితో సమాన స్వభావం - మానవత్వంలో మనతో సమాన స్వభావం కలిగినవాడు, పాపము మినహా అన్నిటిలో మనతో సమానంగా ఉన్నవాడు. దైవత్వంలో శాశ్వతంగా తండ్రినుండి జనించిన వాడు, మానవత్వంలో కాలం పరిపూర్ణమైనపుడు మనకై మన రక్షణ కొరకై 'కన్య తల్లి' మరియ నుండి జనించిన వాడు. ఒకేఒక క్రీస్తు, ప్రభువు, ఏకైక జనితైక సుతుడు, అలజడిలేని, మార్పులేని, విభజన లేని, విడదీయలేని ద్వైత స్వభావము కలిగినవాడు. ఎన్నడూ ఏ స్థితిలో కూడా ఈ కలయికలో చిన్నపాటి తేడా కూడా లేని వాడు, పైగా ఒక్కొక్క స్వభావము తీరును 'ఒకవ్యక్తిలో', 'ఒక దైవత్వంలో' బంధించి, భద్రపరచినవాడు. ఆయన ఇద్ధరు వ్యక్తులుగా విభజింపబడలేదు, భిన్నంగా ఆయన ఒకే జనితైక కుమారుడు, వాక్కు, ప్రభువు.

## రెండవ కాంస్టంటినోపుల్ సమావేశం (553):

ఈ సమావేశములో పొందుపరచిన ఒక విశేషము: ఏకైక యేసుక్రీస్తు మరియు శాశ్వత కుమారుడు, వాక్కు - ఇద్దరు ఒకటే. యేసుని మానవ స్వభావము యేసు అను మానవ 'వ్యక్తి' ని సృజించడంలేదు. ఇది వాస్తవానికి 'దివ్యవాక్కు కలయిక' లో జరుగుతుంది. అనగా ఈ కలయిక 'మానవ స్వభావ కలయిక' కాదు, కాని ఇది ఒక 'దైవీక స్వభావ కలయిక'. అనగా మానవ స్వభావము దైవస్వభావంతో ఏకం కావడం కాదు, దైవ 'వ్యక్తి' తన స్వభావమును మానవ స్వభావంతో ఏకం చేస్తున్నాడు. ఇంకో మాటలో చెప్పాలంటే, యేసు నిజంగా 'మానవ వ్యక్తి' అయితే ఈ మానవ వ్యక్తిత్వ స్వభావము 'దైవ వ్యక్తిత్వం' నుండి

ఉద్భవిస్తుంది. అనగా, యేసుని మానవ స్వభావము తన జీవాన్ని 'వాక్కు కలయిక' నుండి పొందుతుంది.

## మూడవ కాంస్టంటినోపుల్ సమావేశం (680):

పై సమావేశంలోని అంశాల ద్వారా, ముఖ్యంగా 'భూలోక యేసు పరలోక వాక్కు ఒకటే', అను అంశం ద్వారా ఈ సమావేశంలో తలెత్తిన ఒక సమస్య: క్రీస్తుని రెండు స్వభావాలు - ఒకే క్రియలో, ఒకే చిత్తంలో మిళితమై ఉన్నాయి. దీనికి సమాధానంగా మాక్షిమస్ (Maximus, the Confessor) తన అభిప్రాయమును వ్యక్తం చేశాడు. యేసుక్రీస్తులో క్రియ, చిత్తం రెండూ వేరువేరుగా ఉన్నాయి. ఇవి రెండూ రెండు స్వభావాలకు సంబందించినవి. నాజియాన్జుస్ గ్రెగోరి గారి 'రక్షణ సిద్ధాంతం' ను అనుసరిస్తూ మాక్షిమస్ ఇలా అంటాడు: యేసు మన సంపూర్ణ మానవ స్వభావమును ధరించకపోయి ఉంటే, మనం దేవునితో సంపూర్ణంగా సఖ్యపడు భాగ్యమును పొందేవారం కాదు, దైవజీవులుగా మారేవారం కాదు. అనగా, మానవ క్రియ, చిత్తం రెండూ కూడా వాక్కు అయిన దైవీక వ్యక్తి తనలో ఇముడ్చుకున్నాడు. క్రీస్తుని మానవ, దైవీక చిత్తాల 'అంతర్గత క్రియ' లో ఒక క్రమపట్టి ఉంది: అనగా యేసుని మానవ చిత్తం ఆయన దైవ చిత్తానికి సమర్పించుకుంది. ఇది గెత్సేమనే తోటలో యేసుని 'సంఘర్షణ' లో తెలుస్తుంది (మత్తయి 26:36-44). అక్కడ, యేసుని పాపరహిత చిత్తం తన మానవ జీవితాన్ని భద్రపరచుకునేలా ప్రేరేపించింది అందుకే అంటాడు: వీలైతే ఈ పాత్రను నానుండి తొలగించుము. అయితే ఈ పాపరహిత మానవ చిత్తము తన దైవ చిత్తానికి లోబడి నడుచుకుంది, అందుకే అంటాడు: నా చిత్తము కాదు, నీ చిత్తము జరుగునుగాక. అనగా, క్రీస్తులోని రెండు చిత్తాలు ఒక సమన్వయంతో పనిచేస్తాయి.

## రెండవ నిషేయా సమావేశం (787):

ఈ సమావేశం ప్రధాన అంశం క్రీస్తు శాస్త్రమునకు చెందినది కాదు, ఇది 'చిత్రపటాల' ఉపయోగం గురించి చర్చిస్తుంది. చిత్రపటాలు, స్వరూపాలు వాటిని వినియోగించడం, వాటిని చూసి ప్రార్థించడం - ఇవి అన్ని కూడా మానవరూపం

ధరించిన యేసుక్రీస్తునందు క్రైస్తవ విశ్వాసం నుండి ఉదయించింది. అనాది క్రైస్తవ శిల్పకళ మొదట క్రైస్తవ సమాధులమీద చిత్రీకరించబడింది. ఈ చిత్రకళ కేవలం ఒక 'సంజ్ఞ' గా మాత్రమే వినియోగించబడింది. ఈ సంజ్ఞలు ఎక్కువగా జ్ఞానస్నానంలోను, దివ్యసత్ప్రసాదంలోను వినియోగించబడేవి. ఇవి కాల ప్రవాహంలో కేవలం సంజ్ఞలుగా మాత్రమే గాక, ఒక 'జ్ఞాపకం' గా – మనిషి రూపమును గుర్తుకు చేసేవిగా భావించబడేవి. అందుకే ఈ చిత్రలేఖనములు, ఈ స్వరూపములు దేవాలయాలలోను, బహిరంగ ప్రదేశాలలోను అమర్చబడ్డాయి. యేసుని మానవ రూపమును, ఆకారమును, స్వభావమును, అందులోని మర్మమును అనుసరించి యేసుని సూచించు, పునీతలను జ్ఞప్తికి చేయు చిత్రపటాలు, స్వరూపాలు వాడుకలోని వచ్చాయి. ఆ ఆచారముతో బాటు వాటిని దుర్వినియోగం చేయు అలవాటు కూడా వచ్చింది. ఏడవ శతాబ్దపు ఒక సన్యాసి, సియోను అనస్తాసీయూస్ ఒకసారి గమనించాడు, ఖండించాడు: కొంతమంది దివ్యమైన దైవార్చనలో పాలుపంచుకొనకుండా ఈ స్వరూపాములను 'ముద్దు' పెట్టుకోడంలో బిజీ అయిపోయారు. అప్పుడే నిజమైన ఆరాధన ఈ 'స్వరూపాములను' ముద్దుపెట్టుకోవడంలో కాదు, అది 'సత్యంలో ఆత్మలో' జరగాలి అని – ఈ విగ్రహ ఆరాధనను ఖండించారు. ఇది దాదాపు ఏడవ శతాబ్దంవరకు జరిగినది. చివరకు ఐరీన్ అను మహారాణి (780–802) ఈ స్వరూపాములను కొలుచు ఆచారం మొదలుపెట్టి, తానే స్వయంగా వాటిని కొలవడం ప్రారంభించింది. దానితో ఈ రెండవ నిషేయా సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశం రెండు కారణాలు పొందుపరచి ఈ స్వరూపములను కొలవవచ్చు అని తీర్మానించింది: యేసు దేవుని 'ప్రతిరూపం', యేసుని 'మానవ రూపం'. యేసుని మానవరూపం 'దృశ్య రూపం' గా చేయవొచ్చు అని భావించింది, ప్రకటించింది.

## ముగింపు:

విశ్వాస ప్రమాణంలోని క్రీస్తు శాస్త్రమునకు మూలము పరిశుద్ధ గ్రంథంలోని క్రీస్తు, దైవార్చన క్రమంలో కొలవబడు క్రీస్తు, రక్షణ చరిత్రలో కనిపించు క్రీస్తు.

విశ్వాస ప్రమాణంలోని క్రీస్తును గ్రహించాలంటే మనం 'నిషేయా విశ్వాస ప్రకటనను' ఆధారంగా చేసుకోవాలి. పరిశుద్ధ గ్రంథమును పునాదిగా మలచుకొని ఈ విశ్వాస ప్రకటనము 'సృజింపబడని దేవునికి' అండ్ 'సృష్టి' కి మధ్య ఒక గొప్ప వ్యత్యాసమును పొందుపరచింది. ఒక స్వభావమును బట్టి యేసు 'నిజమైన మానవుడు' అవుతున్నాడు, మరొక స్వభావమును బట్టి ఆయన 'నిజమైన దేవుడు' అవుతున్నాడు. ఆయన బిరుదులు 'ప్రభువు', 'దేవుడు' ఆయన రక్షణ పరిచర్యను, ఆరాధనార్హతను సూచిస్తున్నాయి. వివిధ సమావేశాల ద్వారా ఆయన స్వభావాల మధ్య ఉన్న సంబంధమునకు చెందిన అన్వేషణ జరిగినది, ప్రకటనలు జరిగాయి. కేవలం అనిర్వచనీయమైన 'ఇమ్మానుయేలు'/దేవుడు మనతో ఉన్నాడు' అను పరమ రహస్యమును ఛేదించడం మాత్రమే కాదు. ఆ రహస్యమునకు చెందిన ఒక సత్యమును/ ప్రకటనమును పొందుపరచడం. ఒక్కమాటలో ముగించాలంటే - క్రీస్తును ఒక 'విశ్వాస ప్రమాణంగా' ప్రకటించడం.

నిగూఢ రహస్యంలో క్రీస్తుశాస్త్రం

# పునీత బెనడిక్టు సభ నియమావళి



**శ్రీ జయకుమార్**, డి.హెచ్.

ఇటలీ దేశంలో ఉంబ్రియా ప్రాంతంలోని నుర్సియా పట్టణములో ఒక ఉన్నత కుటుంబంలో ఇద్దరు పునీతులు కవలలుగా క్రీ॥శ॥ 480లో పుట్టారు. వారే పునీత బెనడిక్టగారు మరియు పునీత స్కొలాస్టికమ్మగారు. చిన్నతనం నుండి వారిలో క్రైస్తవ విశ్వాసం లోతుగా నాటుకుంది. దైవభక్తి ఉప్పొంగగా వారు ఇరువురూ తమను తాము దైవానికి అంకితం చేసుకున్నారు. పరిశుద్ధ సన్యాస జీవితం గడిపారు. దేవుని కోసం పాటుపడాలని క్రీస్తు రక్షణ భాగ్యాన్ని మానవాళికి అందించడంలో తమ వంతుకర్తవ్యాన్ని నిర్వహించాలని ఉవ్విళ్ళూరారు. అందువలన తమ 16వ ఏటనే వారికి వారసత్వంగా సంక్రమించే అపారమైన ఆస్తిపాస్తుల్ని పెద్ద హోదా మరియు అంతస్తును తృణప్రాయంగా త్యజించారు. యువకుడుగా ఇటలీలోని రోమునగరములో బెనడిక్టుగారు కొంతకాలం జీవించారు. ఎరియన్ థియొడరిక్ దిగోత్ అనువాని ప్రోత్సాహం వలన బెనడిక్టుగారు తమ 16వ ఏటనే సన్యసించారు. సర్వసంఘ పరిత్యాగిగా సుబియాకో కొండల్లోని ఒక గుహలో దాగి ఒంటరిగా ఒక తపస్విలా గడిపారు. మరో మూడు సంవత్సరములలో వారికి పరిపూర్ణ జ్ఞానోదయమైంది. మానసికంగా బలపడి కామ, క్రోధ, లోభ, మోహములను చతుర్విధ వ్యసనాలను విసర్జించి సంఘప్రజల్లోకి విచ్చేశారు.

బెనడిక్టువారిలోని తేజోమయ ముఖవర్ఛసు, పరిశుద్ధత, అద్భుతాలు చేసే వరము, క్రీస్తు సువార్తా సందేశాలతో చేసే మార్గ నిర్ధేశకత్వం, అసంఖ్యాక ప్రజానికాన్ని, మంచి మంచి యువకుల్ని ఎంతగానో ఆకర్షించింది. వారికి చాలామందితో అనుచర వరం తయారైంది. ఈ అవకాశంతో బెనడిక్టుగారు సుబియాకో పట్టణ చుట్టుప్రక్కల పండ్రెండు మఠాలను నెలకొల్పారు. ఒక్కోమఠంలో పండ్రెండు మంది సన్యాసులతోను వారిని నడిపించుకొన మఠానికి ఒక సుపీరియర్‌ను నియమిస్తు బెనడిక్టు సన్యాసి సభలను తీర్చిదిద్దారు.

పాశ్చాత్య దేశాలలో (యూరప్ ఖండంలో) బెడిక్టు నియమం ప్రధానమైన సంఘంగా మారింది.

1. ఈ సభ యొక్క నియమాలు పవిత్రాత్మశక్తిచే నడుపబడతాయి.
2. జీవిత గమ్యాన్ని నిర్దేశించుకునే వయస్సు, యువ వయస్సు. అందుకే యువజనులకు తగు జ్ఞానం, విజ్ఞానం కలిగించేందుకు విద్య ప్రధానమని భావించి పాఠశాలలను స్థాపించి చక్కని క్రైస్తవ విద్యను అందుబాటులో ఉంచారు.
3. ఇలా 28సం॥ లు గడిచాక క్రీ॥ శ॥ 529 లో సుబియాకో నుండి మొంటెకాసినో నగరానికి మకాం మార్చారు. అక్కడ ప్రధాన కార్యాలయ, భవనాన్ని వెలయింప చేసారు. నియమ నిబంధనలను రచించారు.

యూరప్ ఖండ ప్రజలను పాపమార్గం నుండి మళ్ళించి పరివర్తన గల క్రొత్త జీవితమునకు తరలించారు. యూరప్‌లో క్రైస్తవంకు పునర్జన్మనిచ్చారు. వారు తయారుచేసిన నిబంధనల్లోని 526వ సూత్రం ప్రకారం సన్యాసులు నీతి, ఆధ్యాత్మిక జీవంకు కట్టుబడేలా, బైబిలు ఉద్దేశానుసారం శిక్షణ గరపబడేలా ధ్యేయం ఏర్పాటు చేసారు. పశ్చిమ దేశాల మఠాలన్నిటికి ఇది మిక్కిలి ఆమోదయోగ్యమైన సూత్రముగా విరాజిల్లింది. ఈ విశాల సభ జీవితానికి, సంపూర్ణ విధేయతను అలవరచుకోవడానికి కనీస ధర్మంగా, ఆచరణీయముగా

ఈ సూత్రం అవసరమని అన్ని వయసుల వారికి వివిధ మనస్తత్వాల వారికి అంగీకారయుతమైందిగా ఎంచబడింది. ఈజిప్టు దేశంలోని సన్యాసులు ఒక సభగా, ఒక నిలయంలో కూడి ఉండక విడివిడిగా ఏకాంతముగా నివశించేవారు. ఈ విధానానికి స్వస్తి పలికి సామూహికముగా సన్యాసులు కలసి ఒక సంఘంగా కలసి నివశిస్తూ తమ విధులను నిర్వహించే విధానాన్ని బెనడిక్టుగారు ప్రవేశపెట్టారు. తద్వారా అప్పటికే విద్వేషాల వలన, యుద్ధాల వలన వినాశనమైన ఆదేశంలో తిరిగి పునర్జీవింపచేసుకోవాల్సి ఉంది. అందువలన సన్యాసులు, విధేయతతోకూడి, స్వయం పోషకత్వం సాధింప నిశ్చయింపబడింది. తద్వారా సోమరితనం పోయి దేవునితోనే పరిశుద్ధంగా జీవింప కట్టుబాటు ఇవ్వబడింది. కనుక దేవునికృప, బలం, దైవాశీర్వాదం కుమ్మరింపబడుతుందని వివరింపబడింది.

కాయకష్టంకు తోడు, ప్రార్థన జతచేయబడింది. దైవస్తుతి ఆరాధనతో పాటు కొంత సమయం, విశ్వాస క్రియలతో కూడిన ప్రజాసేవకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ప్రార్థనకు ఎక్కువ ప్రాధాన్యత బెనడిక్టువారి నియమంలో ఇవ్వబడింది. ప్రార్థన క్రైస్తవునికి చాలా ముఖ్యమని, ప్రార్థన హృదయాన్ని, మనస్సును చైతన్యం చేస్తుంది. దేవుని నమ్మకంలో నివశిస్తున్నాము కనుక దేవుని మంచితనమును గుర్తించి కృతజ్ఞత తెలుపుకుంటున్నాము. సన్యాసులు ప్రార్థన ద్వారా ఇంద్రియాలను నియంత్రణ చేయడం, శోధనలపై విజయం సాధించడం ఇందులో ముఖ్యమైన విషయం. సన్యాసులు ప్రార్థించే స్థలమంతా దేవుని యొక్క కాంతితో నిండి ఉంటుంది. జంతువులు ఋతువులకనుగుణంగా సహజాత లక్షణాలతో జీవిస్తున్నాయో, అలాగే గ్రహాలు, నక్షత్రాలు వాటి క్రమానుగుణంగా నియమాలను పాటిస్తూ ఉన్నాయో మానవులు కూడా తమ సంఘాలలో, సమాజాలతో చట్టాలను అనుసరిస్తూ జీవిస్తూ ఉండాలి.

బెనెడిక్టు వారి నియమాలు మనలను జన్మపాపము వలన వచ్చిన శిక్షల నుండి మనలను వచ్చిన శిక్షల నుండి మనలను కాపాడుతు ఉంటాయి.

ఇహలోకపువ్యామోహముల నుండి మనలను విముక్తులను చేస్తాయి. ఆత్మలను రక్షిస్తూ పవిత్రమైన జీవితము వైపు నడిపిస్తూ దేవునిలో ఎల్లప్పుడు ఉండే విధముగా నడిపిస్తాయి. బెనెడిక్టు వారి నియమాలు యూరప్‌లో మొదటగా క్రీస్తు మతాన్ని భోదించే మంచి, సిద్ధాంతాలను రూపొందించడమే కాకుండా క్రియల ద్వారా నైతిక విద్యను అందచేస్తేంది. పూజాసంబంధమైన విధానంలో ప్రార్థనలు ఎక్కువగా ఉంటాయి. ఆత్మ హృదయం ప్రార్థనలో లీనమైపోవాలి. కీర్తనలు, స్తుతి గీతాలు పూజలో ఎక్కువగా ఉండేవి. మనం, పవిత్ర దివ్య బలి పూజను ప్రేమించి, గౌరవించాలి. ఎందుకంటే పూజ గొప్పదైన ప్రార్థనా పాఠశాల వంటిది. మన పెదవులు, హృదయం పూజలో దేవుని కోసం వినియోగించాలి. అప్పుడే మన శరీరం, ఆత్మ, మన ఇంద్రియాలన్నిటని దేవునికి అర్పించే వాళ్ళమౌతాము. కీర్తనల ద్వారా మన ప్రేమను, పశ్చాత్తాపాన్ని, మన హృదయాన్ని దేవునికి సమర్పిస్తాము. కన్నీటితో ద్రవించిన హృదయముతో వ్యక్తి గత ప్రార్థన కూడా చేయాలి. 7వ శతాబ్దం వరకు పసిబిడ్డలవలె సన్యాసులంతా సాధారణ జీవితం జీవించేవారు. భక్తి కీర్తనల పుస్తకం సన్యాస జీవితానికి ఒక అనుదిన భోజనములాంటది. ఎడారిలో మన్నా కంటే గొప్పదిగా భావించేవారు. కీర్తనలలో ప్రభువు, ప్రవక్తల ద్వారా మట్లాడుతూ ఉంటారు. కనుకనే గొప్పదైన పూజా ప్రవాహంలో మనలో ఆ భక్తి ప్రవాహం కొద్దికొద్దిగా ప్రవహిస్తు మనలో మార్పును తీసుకువస్తుంది. కీర్తనలు దేవునితో మాట్లాడునట్లుగా చేస్తుంటాయి. కీర్తనలు పాడుతున్నపుడు వధువు యొక్క స్వరంలా క్రీస్తు అనే వరుని చేరుకుంటాయి. బెనెడిక్టు నియమాలలో ప్రార్థన, సభలో సహజీవనం, ఒకరికొకరు సహాయం చేసుకోవడం, ఓర్పు, గౌరవ భావం, ఉపచారము (మర్యాద) ఉత్సాహం లాంటి సుగుణాలు నైతిక విద్యలో ఉండి సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దుతాయి. మాటపట్టు సమయంలో దారిద్ర్యము బ్రహ్మచర్యం విధేయత, ఆమరణ మఠవాస జీవితం, వ్రతదీక్షను చేపట్టాల్సి ఉంది. సభలో స్వయం పోషకత్వం, పేదలు, రోగులు, బాధితులకు సహాయం చేయడం, పరదేశులకు ఆశ్రయం కల్పించుట ఆదరించుట మొదలైనవి. బెనెడిక్టువారి ప్రభోదాలు, అధ్యయనాలు పాతకాలపు

నాటి వ్రాత ప్రతులను తిరిగి వ్రాయడం వలన, చీకటి రోజులలో దిగజారిన గ్రీసు, రోము సామ్రాజ్యమహా కావ్యాలు, సాహిత్యము తిరిగి వెలుగులు విరజిమ్మాయి

పునీత గ్రెగోరి వారు ఇలా చెప్తున్నారు. బెనడిక్టు వారి జీవితము ప్రార్థనా వాతావరణముతో ఎంతో అంకిత భావంతో గడిపేవారు. ప్రార్థన లేకుండా, దేవుని అనుభవాన్ని పొందలేము. దేవుని దర్శనం పొందడం ద్వారా మానవుని నిజజీవితాన్ని కర్తవ్యాన్ని అర్థం చేసుకున్నాడు. తనయొక్క సభనియమావళి దేవుని సేవ సన్యాస జీవితం దేవుని పాఠశాలగా వరించిరి. తన మఠ సభ్యులకు సలహాలు ఇచ్చేవారు. మనక్రియలను బట్టి దేవుడు ఎల్లప్పుడు పవిత్రమైన సలహాలు, రహస్యాలు చెప్పడానికి సిద్ధంగా ఉంటారు. కావున,సన్యాసుల జీవితము పరిపూర్ణమైనది. పని, ధ్యానం ఈ రెండింటి మధ్య సంబంధం ఉంది. బెనడిక్టు వారు సన్యాసులకు మాత్రమే కాకుండా దేవుని చేరేందుకు, దైవీకముగా జీవించాలని ఉత్సాహ పడేవారందరికి తన యొక్క మంచి సలహాలను అందించేవారు. దేవుని మరల్చడంలో తోడ్పడేవారు.

6వ పౌల్ పాపుగారు ఈ పునీతుని గుర్తించి 1964 అక్టోబర్ 24న యూరప్ ఖండానికి పాలక పునీతులుగా గుర్తించేరు.

బెనడిక్టు వారి నియమావళి ద్వారా యూరప్‌లో నాగరికత మరియు సాంప్రదాయాలను అభివృద్ధి పరచడంలో తోడ్పడింది.

ప్రపంచ యుద్ధాలవలన ఆదర్శవాదములు నాశనము చెందినవి. కావున తిరిగి యూరప్ ఖండంలో మునుపటి ఆదర్శవాదము రాజకీయముగా, ఆర్థికముగా, న్యాయపరమైన నిర్ణయములు ఎంతో అవసరం. క్రైస్తవ విలువలతో కూడిన మరియు నైతిక విలువలతో పున: ప్రారంభమైన విధంగా యూరప్ ఖండాన్ని పునరుద్ధరించవచ్చు. లేకపోతే క్రొత్తయూరప్ ఖండాన్ని నిర్మించలేము. ఈ రోజులలో, నిజమైన అభివృద్ధి అవసరం. అందుకు బెనెడిక్టువారి నియమావళి మన జీవితానికి దారిచూపే దీపంలా ఉంటుందని చెప్పవచ్చు.

## గూఢత్వం (Mysticism) : సహజాతదైవత్వ అవగాహన :

మనిషి మనుగడకు మూలం దేవుడు మానవ జీవితానికి అంతిమ గమ్యం దేవుడు. మనం దేవుని వద్దనుండే వచ్చాము. తన అనంతమైన ఆనందంలోను, నిత్యమహిమలోను మనం పాలుపంచుకోవాలని దేవుడు కోరుతున్నాడు. ఈ లోకంలో కొనసాగించే జీవన యాత్రలో కొన్ని సార్లు మనల్ని సృష్టించిన దేవుడు మన ప్రక్కనే ఉన్నట్లు అనిపిస్తుంది. దేవుడు పరమ రహస్యమైనప్పటికి మనల్ని గాఢంగా ప్రేమించారు. తనలో పొంగిపొరలే ఆనందాన్ని మనతో పంచుకోదలచారు. మనిషి దేవుని కోసం తపించడం అన్వేషించడం సహజమే. సత్యాన్ని సత్యానందాన్ని కనుగొనడం కోసం న్యిమూ మనం చేసే అన్వేషణలో భాగం అవుతాయి. మనకు సంపూర్ణ సత్యానుభవమును కలుగచేసేవారు దేవుడొక్కరే. నిజానికి దేవుని కనుగొనేవరకు ఏ మనిషి సంపూర్ణ మానవుడు కాలేడు. ఈ ప్రపంచం తనంతటతానే ఉనికిలోకి రాలేదు. తనంతటతానే గమ్యాన్ని చేరుకోలేదు. ఈ లోకంలో మనుగడ సాగించే ప్రతిప్రాణిలోను ప్రతి పదార్థంలోను కంటికి కనిపించని సత్యమేదో దాగి ఉంది. ప్రపంచ గమనంలో మనకు కనిపించే క్రమం, సౌందర్యం, పరిణామము, వికాసం ఇవన్నీ దేవుని ఉనికి వైపే చూపిస్తుంటాయి. ప్రతి మనిషి ఏది సత్యమో దానిని స్వీకరించడానికి సిద్ధంగా ఉంటాడు. అతడు తన అంతరంగంలో నివసించే అంతరాత్మ స్వరాన్ని ఆలకిస్తాడు. అంతరాత్మ అతన్ని మంచి పనులు చేయమని ప్రోత్సహిస్తుంది. చెడుకు దూరంగా ఉండమని హెచ్చరిస్తుంది. ఇలా అంతరాత్మ ప్రబోధం ప్రకారం నడుస్తు సత్యాసత్య వివేచనతో ముందుకుసాగే ప్రతి మనిషి దేవుని కనుగొనగలుగుతాడు.

మనుషులమైన మనకు అనేక పరిమితులుంటాయి. దేవుని అనంతమైన సౌజన్యం పరిమితమైన మానవ మేధస్సుకు అందదు. అయినప్పటికి పరిమితమైన భాషలోనే మనం దేవుని గురించి మాట్లాడగలం. దేవుని గురించి దైవసంబంధమైన విషయాల గురించి, దేవుని తత్వ మహత్వాలను వెల్లడించడంలో మన భాషకు

అనేక పరిమితులు ఉండాలి. అభివృద్ధిపరచుకోవాలి. మనుషులమైన మనకు దేవునితో ఏర్పడే అనుబంధమే మతం అని అర్థం. ఒక భక్తుడు ఇలా చెప్తాడు – తనను ఈ లోకాన్ని సృష్టించిన మహాశక్తినే దేవుడని అంటాడు. ఆ దైవశక్తి మీదే ఆధారపడి ఉంటాడు. ఆ దివ్యశక్తికే సదావిధేయుడవుతాడు. తన పుణ్యజీవనం ద్వారా దేవున్ని ప్రసన్నం చేసుకోవాలని ఆరాధించి గౌరవించాలని ఆశిస్తాడు. నిత్యము తపిస్తాడు. మనిషికి ఉన్న మహాశక్తి వివేచన. ఈ వివేచన అంతిమలక్ష్యం దైవజ్ఞాన సంపాదన.

సహజాత దైవత్వ అవగాహన లేదా విశ్వాసం అనునది క్రైస్తవ మతంలో ఒక భాగం కాని అది ఒక మతం కాదు. మతంలో మరియు క్రైస్తవ సంఘంలో పనిచేసే బోధకులు, సన్యాసులు, పీఠాధిపతులు మరియు పోపుగారు, భాగస్వామ్యులు. ఈ విశ్వాసము జీవితములో దేవునితో సంబంధం కలిగి దేవుని కనుగొనుట అనేది ప్రధాన ఉద్దేశ్యము. క్రైస్తవ విశ్వాసం బోధన మరియు జీవించుట సంఘంలో నమ్మకాలు, ఆచారాల వలన మారుతూ కన్పిస్తాయి.

పరిశుద్ధ గ్రంథ పఠనం, ప్రార్థన, మత సంస్కారములు, తనది కాదను పరిత్యాగ భావం, నీతి సూత్రాలు నేర్చుకోవడం, ప్రార్థనలో ఏకాగ్రత అంకిత భావం మొ॥

4వ శతాబ్దమునకు చెందిన సన్యాసి ఇ. పోంటికస్ (399) ఇలా చెప్తున్నారు. ఎడారులలో ఏకాంతవాసం చేస్తు జీవించే సన్యాసి సన్యాసినులలో వారి తపోభ్యాసాల ద్వారా వారి ఆత్మలు దేవునితో ఐక్యమై క్రొత్త రూపాలను సంతరించుకుంటాయి అని భావన.

జాన్‌కేసిన్ 433 యొక్క భావన ప్రార్థన ద్వారా, పశ్చాత్తాపము, హృదయశుద్ధి ద్వారా నరులు దేవుని వద్దకు తిరిగి వస్తారు. లేకపోతే దేవుని చేరడమనేది ఉండదు.

పోప్‌గ్రెగోరి ద గ్రేట్ 604 ఇలా భోదిస్తున్నారు. పరిశుద్ధ గ్రంథంలో పాతనిబంధన, క్రొత్త నిబంధన గ్రంథాలలో దైవసత్యాలు, పరలోక రాజ్యమర్మములు ఉపమానరీతిగా బోధింపబడిఉన్నది.

మన పాపాల నిమిత్తము, పశ్చాత్తాపము చెందడం ద్వారా దేవుని ప్రేమను పొందగలమని ఇతను భావించారు.

హిల్డేగార్డ్ ఆఫ్ బెంజిన్ 1179 ఈమె బెనెడిక్టిన్ సభకు చెందిన సన్యాసిని. ఈమె వైద్యవిద్యలో, శాస్త్రీయ విజ్ఞానములో ప్రావీణ్యురాలు. ఈమె కొన్ని దర్శనములు పొందడం ద్వారా దైవరహస్యములు తెలుసుకోవడం జరిగింది. ఏకాంతంలో మౌనంలో మన హృదయం కంటికి కనిపించని భగవంతుని ధ్యానించుకుంటుంది. రిచర్డ్ ఆఫ్ విక్టర్ 1173. ఇతను ఒక గురువు. దైవ చట్టం అనే శాస్త్రంలో ప్రావీణ్యుడు. వేదాంత సంబంధమైన శాస్త్రంలో దైవిక విషయములు మనం తెలుసుకోగలం అని భావించాడు.

గ్రెగోరి ఆఫ్ నిస్సా 394 ఇతని భావనలో క్రీస్తు ద్వారానే దేవుని చేరుకోగలం అనేది క్రైస్తవుల నమ్మకం. యేసే మార్గం, సత్యం, జీవం. శ్రీ సభకు క్రీస్తే ప్రధానమైనవారు అగుస్టీను హిప్పో 430 ఇలా చెప్తున్నారు. మత సంస్కారాల ద్వారా క్రైస్తవ జీవితం దేవునిలో ఐక్యమై ఉండగలం.

## పునీత ఫ్రాన్సీస్ అస్సీసి

ఫ్రాంచీసు గారు ఇటలీ దేశంలోని అసిసి పట్టణములో క్రీ॥శ॥ 1182లో జన్మించారు. తండ్రి పీటర్ బెర్నార్డ్, తల్లి పీకా. తండ్రి బెర్నార్డిన్ పెద్ద బట్టల వ్యాపారి. చిన్నతనంలో ఫ్రాన్సీసు తనతండ్రి వద్ద పనిచేసేవారు. ఫ్రాన్సీసుగారు విందులు, వినోదాలకు అధికముగా ఖర్చుచేసేవారు. ఎంత తిరుగుబోతు అయినా చెడ్డమాటలు మాట్లాడడు. స్త్రీలంటే ఎనలేని గౌరవం. దానధర్మాలకు వెనుదీసేవాడు కాదు. తల్లి ప్రభావం వారిపై బాగా ఉండేది. ఫ్రాన్సీసుగారు యుద్ధ వాతావరణంలో పెరిగారు. అప్పటికి ఫ్రాన్సీసుకు 15 సం॥లు క్రీ॥శ॥

1201లో అస్సీసియనులు వారి ప్రక్క నగరమైన పెరూజియనుల మధ్య యుద్ధం జరిగింది. అస్సీసియనులు ఓడింపబడి కొందరు ఖైదీలుగా పట్టుబడ్డారు. అందులో ఫ్రాన్సీసు గారు కూడా ఒకరు. అయితే చెరసాలలో కూడా అందరితో కలివిడిగా తిరుగుతు నవ్వించేవారు.

జైలు నుంచి విడుదలయిన తర్వాత చాలా రోజుల పాటు వ్యాధిపీడితుడు కావలసి వచ్చింది. వ్యాధి తగ్గిన తర్వాత యుద్ధాలలో విజయుడై కీర్తి ప్రతిష్టలు ఆర్జించాలని ఫ్రాన్సిస్ యోచిస్తున్నాడు. అదే సమయంలో అసిసినగర పాలకుడు యుదాద్దనికి సన్నద్ధుడవుతున్నాడని తెలిసింది. అవూలియా యుద్ధంలో పాపుగారికి సహాయం చేయడానికి అసిసీ సైన్యం వెడుతుంది. అక్కడ జర్మన్ రాజవంశీయులకు, పాపుగారికి యుద్ధం జరుగుతుంది. అసీసి సైన్యంతో పాటు తనూ వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు ఫ్రాన్సీస్. యుద్ధానికి వెళుతూ స్పోలెటో చేరేసరికి చీకటి పడింది. ఆ రాత్రి అక్కడే ఉండాల్సి వచ్చింది. ఆ రాత్రి ఆయన జీవితాన్ని మలుపుత్రిప్పిన రాత్రి. ఆ రాత్రి కలలో ఒక స్వరం విన్పించింది. " ఫ్రాన్సీస్ ఎక్కడికి వెళ్తున్నావు ?" – అని ప్రశ్నించింది ఆ స్వరం. అవూలియా యుద్ధానికి జవాబు ఇచ్చాడు ఫ్రాన్సీస్ – " నీకు ఎవరు ఉత్తమ బహుమానం ఇవ్వగలరు, యజమానుడా? సేవకుడా? తప్పకుండా యజమానుడే.

మరియు యజమానుణ్ణి అనుసరించకుండా సేవకుణ్ణి అనుసరిస్తావేం?

ప్రభూ! నన్నేమి చేయమంటారు?

తిరిగి నీ దేశానికి వెళ్ళు. నువ్వు ఏం చేయాలో తెలుస్తుంది.

ఉదయమే లేచి అసిసి తిరుగు ప్రయాణమయ్యాడు. ఫ్రాన్సీస్ ఒక గుహలోకి వెళ్ళి ప్రార్థించేవాడు. ఒకసారి ప్రార్థించే సమయంలో దేవుని నుండి ఒక స్వరం వినిపించింది. ఫ్రాన్సీస్ నన్ను కనుగొనాలంటే ప్రాపంచిక వ్యామోహాలన్నింటిని వదులుకోవాలి. ఆనందానికి బదులు దు:ఖాన్ని కోరుకోవాలి. అప్పుడే నీకు జ్ఞానోదయం అవుతుంది అని చెప్పారు. ఫ్రాన్సీస్ ఆ ఆదేశాన్ని అక్షరాల

తలదాల్చాడు. ఒకసారి ఫ్రాన్సీస్ గుర్రంమీద ప్రయాణం చేస్తున్న సమయంలో ఒక కుష్ఠురోగి ఎదురుపడ్డాడు. వెంటనే గుర్రం దిగి ఆ కుష్ఠురోగిని ప్రేమతో కౌగిలించుకొని తన వద్ద వున్న ధనాన్ని అతని చేతిలో ఉంచి, ఇంటికి వెళ్ళాడు. ఆ సమయంలో ఫ్రాన్సీస్‌కు అనిర్వచనీయమైన ఆనందం కలిగింది. 1206 ప్రాంతంలో అసిసికి దిగువగా ఒక మైల దూరంలో సాన్ దామియానో కాన్వెంట్ ఉంది. అక్కడ దేవాలయం శిథిలావస్థలో ఉంది. ఒక రోజు ఫ్రాన్సీస్ ఆ దారిన వెళ్తూ ఆ దేవాలయం దగ్గర ఆగి, లోపలికి వెళ్ళి, గోడకు వ్రేలాడుతున్న కొయ్య శిలువ ముందు మోకరిల్లి ప్రార్థన చేయసాగాడు. వెంటనే శిలువ మీది యేసు స్వరూపం పెదవులు విప్పి ఇలా అంది. " ఫ్రాన్సీస్ నా ఇంటిని బాగుచేయు." ఇంటిని బాగుచేయడమమంటే దేవాలయాన్ని బాగుచేయడమని ఫ్రాన్సీస్ అనుకున్నాడు. ప్రభువు శ్రీ సభను ఉద్ధరించమంటున్నారని గ్రహించలేకపోయాడు. సాన్‌దామియన్ దేవాలయాన్ని బాగుచేయాలని భిక్షమెత్తుకుంటు వచ్చిన డబ్బులతో దేవాలయాన్ని బాగుచేశాడు. ఆ విధంగా సాన్‌ధామియాన్, దగ్గర్లో మరో రెండు దేవాలయాలను సాన్ పియెత్రో ధెల్లాస్పినా, పోర్తియంకుల దేవాలయాల్ని కూడా బాగు చేసారు.

పోర్తియంకుల దేవాలయాన్ని బాగుచేయించాక ఒక రోజు దివ్యపూజలో పాల్గొంటూ ఉండగ అది ఫిబ్రవరి 24వ తేది 1208 పునీత మత్తయి గారి పండుగ. ఆనాటి సువార్తాపఠనమే ఫ్రాన్సిస్ పాలిట దైవాదేశమైంది. భవిష్యమార్గాన్ని చూపింది.

మీరు వెళ్ళి దైవరాజ్యం సమీపించినదని బోధించండి. మీరు ఉచితంగా పొందారు. ఉచితంగానే ఇవ్వండి. వెండి బంగారాల్నీ ఏ విధమైన ధనాన్ని మీతో ఉంచుకోవద్దు. చివరకు జోలె కూడా ఉండకూడదు. రెండు అంగీలు కాని, పాదరక్షలుగాని, ఊత కర్రగాని మీకు అవసరం లేదు. ఏదైనా పట్టణానికి గాని, గ్రామానికి గాని వెళ్ళినపుడు అక్కడ యోగ్యులైన వారి ఇంటిలో తిరిగి వచ్చే వరకు ఉండండి. ఆ ఇంటిలో ప్రవేశించినపుడు ఈ ఇల్లు శాంతి

సమాధానాలతో వర్ధిల్లును గాక అని దీవిస్తు ప్రవేశించండి" - క్రీస్తు ఇచ్చిన ఈ ఆదేశం ఫ్రాన్సిస్‌లో కొత్తశక్తిని నింపింది. అపుడు ఫ్రాన్సిస్ అక్కడి గురువునే ఈ సందేశ వివరణ అడిగాడు. క్రీస్తుప్రభువు సత్యసువార్తను బోధించుమని తన శిష్యులను ఆదేశించారని ప్రభుశిష్యులు సర్వదా ప్రభువునే నమ్ముతూ ముందుకు సాగాలని ఈ లౌకిక సంపదలను వారు ఆశించరాదని, తమతో ఉంచుకోరాదని - గురువు వివరించారు. అది విన్న ఫ్రాన్సీస్ గారు ప్రభుసందేశాన్ని మనస్సులో నిలుపుకొని తనను దేవుడు పిలిచింది. దేవాలయాన్ని బాగు చేయించడానికి కాదని శ్రీసభ పునర్నిర్మాణంలో తోడ్పడడానికని ఫ్రాన్సీస్ గ్రహించాడు. సువార్తా ప్రభోదానికి పూనుకున్నాడు. ఇక అనేక దేవాలయాల్లో సువార్తను భోదించారు. ఇలా కొన్ని నెలల తర్వాత ఫ్రాన్సీస్‌ను అనుసరించడానికి పదకొండు మంది శిష్యులుగా చేరారు. 1209వ సం॥లో పోప్ ఇన్ నో సెంట్ కలిసికొన రోమ్ నగరానికి వెళ్ళారు. అక్కడే ఉన్న అసిసి మేత్రాణులు మరియు కార్డినల్ జాన్‌గారు ఫ్రాన్సీస్ పనిని ఆశీర్వదించి వీరికి ఇతర గురువుల వలె మానవుల రక్షణార్థం పాటుపడుటకు అనుమతినివ్వాల్సిందిగా పరిశుద్ధ పోపుగారికి విన్నవించారు.

3వ ఇన్నోసెంట్ పోప్ గతంలో తమ కలలోగాంచిన సద్గుణవ్యక్తిని చూచి ఆనందపరవశులయ్యారు. ఫ్రాన్సీస్ గారికి డీకను పట్టాకూడా ఇచ్చారు. రోము నుండి 1210లో అసిసి చేరుకున్నారు. బోధనల ద్వారా,ధ్యానముల ద్వారా అనేక వేల ఆత్మలను ఏసును అనుసరించేలా చేసారు. 1219 సం॥నకు ఫ్రాన్సీసు గారి అనుచరుల సంఖ్య 5 వేలకు పెరిగింది.

ఫ్రాన్సీస్‌గారు ప్రకృతి ద్వారా దేవుని మహిమను కీర్తించేవారు. సూర్యస్తోత్రగీతం ద్వారా దేవుని స్తుతించేవారు. భిక్షమెత్తడం, పేదలకు తోడ్పడడం, మూర్ఖుల మనస్సు త్రిప్పడం, పాపులకు ప్రాయశ్చిత్తం కలిగించడం మొదలగు మంచిక్రియలను చేసేవారు.

అసిసినగరంలో క్లారా అనే యువతి ఉండేది. ఆమె ఫ్రాన్సీస్‌గారి బోధలు విని దైవ పిలుపునకు స్పందించింది. క్రీ॥శ॥ 1215లో పూర్‌క్లేర్స్ అనబడే పేదకన్యాస్త్రీల సభకు ఆమెను సుపీరియర్‌గా నియమించారు. 1221లో ఫ్రాన్సీస్ గారు లౌకికులకు ఒక సభను మూడవ అంతస్తు సభను ఏర్పాటు చేసారు. దీనిని అనుసరించువారు మంచి ప్రేషితులుగా వేద వ్యాపకం చేస్తు ప్రార్థన జీవితం జీవించాలి.

సువార్త విలువల పట్ల ఆయన ఎన్నడూ, రాజీపడలేదు. సదాక్రీస్తు కనుసన్నల్లో బ్రతికాడు. ఆయన గుండెనిండా క్రీస్తు, పెదవుల మీద క్రీస్తు కనుపాపల్లో క్రీస్తు ఆయన ఆత్మలో ప్రతిబింబించే క్రీస్తే ఆయన శరీరంలోను ప్రతిబింబిస్తున్నట్లు ఆయన సన్నిహితులు భావించేవారు.

ఫ్రాన్సీస్ లావెర్న అనే ప్రదేశం చేరుకున్నారు. ఆ పర్వతం ఫ్రాన్సీస్ గారి పాలిట కల్వరిగిరి. అక్కడ ఫ్రాన్సీస్‌గారు కఠోర తపస్సు చేసారు. సిలువ మహిమ మహోత్సవం రోజు అంటే 1224 సెప్టెంబర్ 14 ఫ్రాన్సీస్‌గారు పంచగాయాలు పొందారు. క్రీస్తు ప్రభువు దర్శనమిచ్చారు. ఆనాటి నుండి ఆయన దేహం మీద రక్షకుడి పంచగాయాలు జీవితాంతం ఉండిపోయాయి. ఆయన హస్తాలమీద, పాదాలమీద మేకులు దిగిన గుర్తులు, వెనుక శరీరంలో గాయాలు, ఛాతీకుడి ప్రక్క బల్లెం దూసుకుపోయిన గాయం ఈ గాయం నుంచే తరచూ రక్తం ప్రవహిస్తూ అంగీని తడిపివేస్తూ ఉండేది.

1226 లో జరిగిన పెంతుకోస్తు నాటి మహాసభకు ఫ్రాన్సీస్‌గారు హాజరుకాలేకపోయినా, తన సందేశాన్ని మాత్రం పంపించారు. ఈ లేఖలో, పరిశుద్ధ గ్రంథం పట్ల, దివ్య సత్ప్రసాదం పట్ల వాళ్ళు చూపవలసిన గౌరవ ప్రపత్తులను విశదం చేశారు.

అందులో ప్రభువును గర్భం దాల్చినందుకు మరియ మాతను గౌరవిస్తున్నాము. ఆయన దేహాన్ని దాచి ఉంచిన సమాధిని నేటికి పుణ్యస్థలంగా భావిస్తున్నాము.

ప్రభువు మీద చేతులు ఉంచడానికి బాప్తిస్మ యోహాను భయపడ్డారు. మరి గురువులు నేడు ఉత్థాన క్రీస్తు దేహాన్ని తమ హస్తాలతో స్పృశిస్తున్నారు. మరి వీళ్ళు ఎంత పవిత్రంగా ఉండాలో, ఎంతటి భయభక్తులతో వ్యవహరించాలో ఆలోచించండి. దైవకుమారుడు క్రీస్తు గురువు హస్తాల్లో ఉన్నవేళ ప్రతిఒక్కరు భయ కంపితులు కావాలి. ప్రపంచం చలించిపోవాలి, మోక్షంలో ఆనందం పొందాలి. రోజూ సమర్పిస్తున్న దివ్యబలి పట్ల దివ్యసత్ప్రసాదం పట్ల భక్తిభావం గురించి విశదం చేశారు. చివరిగా పోర్తియంకు చేరుకుని 1226 సం॥లో అక్టోబరు 3న స్వర్గస్తులయ్యారు. ఫ్రాన్సీస్‌గారి భౌతికకాయం తేజస్సుతో నిండి శిలువ నుండి దింపిన క్రీస్తు దేహంలా ఉంది. ఆ రాత్రంతా మఠవాసులు ప్రార్థనలతో జాగరణ చేసారు. భక్తులు ప్రదక్షిణలో ఆయన భౌతికకాయాన్ని సాన్‌డామియాన్‌కు తీసుకుపోయి, అక్కడ మఠ వాసులు ప్రార్థన చేసిన తర్వాత సాన్ జార్జియా దేవాలయంలో భూస్తాపనం చేసారు.

## మధ్యయుగ క్రీస్తు శాస్త్రం-1

# మనుష్యవతారం మరియు మానవ రక్షణ :

## (తామస్ అక్వినాస్ మరియు జాన్ డన్స్ స్కోటస్)

### ఉపోద్ఘాతము



బ్రదర్ గుండ బాలకిరణ్

నేను ఒక ప్రశ్నతో ప్రారంభిస్తున్నాను. ఆదాము పాపము చేయకపోయినట్లయిన వాక్కు మానవ శరీరం దాల్చకపోయి ఉండెడిదా ? బైబిలు ప్రకారము – బైబిలు ప్రకారం ఆదికాండం 2 అధ్యాయం 16 వచనం దేవుడు మానవునికి ఇలా చెప్పెను – 'తోటలో అన్ని చెట్లపండ్లను తిను కాని, జ్ఞానమునిచ్చెడి మంచి చెడును తెల్పే చెట్టుపండ్లను తినవద్దు'. ఇక్కడ ఈ ఆజ్ఞ ఆదామునకు దేవునిచే ఇవ్వబడినది ఏవకు కాదు. కావున, ఆదాము ద్వారా అవిధేయత అను పాపము లోకములోనికి ప్రవేశించింది. దీని ద్వారా సృష్టి అంతటిలో ఒక పెద్ద శిక్ష (పాపము) ప్రవేశించింది. కావున దేవుడు నరరూపధారుడై ఈ లోకమున అవతరించడం జరిగింది.

పౌలు కొరింతీయులకు వ్రాసిన మొదటి లేఖలో ఆదాము వలన అందరు పాపములో మరణించిరి. క్రీస్తువలన తిరిగి జీవమును పొందిరి. క్రీస్తువలన తిరిగి అందరికి కృప లభించింది.

రోమీ 1–20: దేవుడు ప్రపంచమును సృష్టించిన నాటి నుండి ఆయన యొక్క అగోచరమైన గుణములు అనగా, ఆయన శాశ్వత శక్తి, దైవత్వం, సృష్టివస్తు

జాలములో స్పష్టముగా విశదమైనవి. కావున, మానవరక్షణ కొరకు మనుష్యవతారం తప్పనిరియైనది. అసలు మనుష్యవతారంతో అవసరం లేకుండా దేవుడు వేరే మార్గాల ద్వారా కూడా పాపాలను పరిహరించవచ్చు.

పతనమైన మానవ జాతి తన పాపాలను పరిహారము తనకుతానుగా చేసుకోలేదు. కనుక, దేవుడు పాపరహితుడైన క్రీస్తును మానవజాతిలోనికి ప్రవేశపెట్టాడు.

మధ్యయుగంలో థామస్ అక్వినాస్ మరియు జాన్ డన్స్ స్కాటస్ క్రీస్తు మనుష్యవతారం, దివ్యత్వం గూర్చి ఏ విధంగా తెలియచేసారో తెలుసుకుందాం.

## మనుష్యవతారం మరియు దివ్యసత్ప్రసాదం : తామస్ అక్వినాస్

ఈ అధ్యాయంలో మనుష్యవతారం మరియు దివ్యసత్ప్రసాదము గూర్చి తామస్ అక్వినాస్ భావాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. ఆదాము పాపము చేయకపోతే వాక్కు మానవ రూపం దాల్చేదికాదు. మానవ రూపం దాల్చడం మానవ రక్షణ కోసం అని తెలుసుకుందాం.

**మనుష్యావతారం:** మానవుల రక్షణార్థం మనుష్యవతారం జరిగింది. అతడు మనుష్యుడై ఉండికూడా దేవుడు దేవుడైకూడా మనుష్యునిగా జన్మించిన వాడు. తొలి ఆదాము నరులందరికి ప్రతినిధి, మనలందరిని తనలో ఇముడ్చుకున్నాడు. ఇతని పాపమే మనకందరికి సంక్రమించింది. ఆదాములాగే క్రీస్తు నరులందరిని తనలో ఇముడ్చుకున్నాడు. నరులందరికి ప్రతినిధి. క్రీస్తు నరజాతిలో పుట్టినప్పుడే నరులమైన మనమందరము అతనిలో ఇమిడిపోయాము. అందువలన నరవతారమునుండే మన రక్షణ ప్రారంభమయిందని చెప్పవచ్చు.

వాక్కు నరుడై జన్మించినపుడు ఓ ప్రత్యేక మానవదేహం మాత్రమే స్వీకరించలేదు. మానవ స్వభావాన్నంతటిని స్వీకరించాడు. మానవులమైన మనము అతనిలో ఇమిడి ఉన్నాము. పూర్వవేదములో దేవుడు యూదులతో నిబంధన చేసికొన్నపుడు నిబంధన కార్యాన్ని ప్రారంభించింది దేవుడే. మనుష్యవతారం కూడా ఓ నిబంధనలాంటిదే. క్రీస్తును పంపింది తండ్రి. నరుని సందర్శించడానికి తండ్రి

క్రీస్తు ద్వారా పరలోకం నుండి భూలోకానికి దిగివచ్చాడు. నరావతారం నుండే మానవరక్షణ ప్రారంభమయింది. ఈ రక్షణ తర్వాత సిలువమీద ముగుస్తుంది.

దేవుడు నరుల దగ్గరకు వచ్చేది, నరులు దేవుని దగ్గరకుపోయేది కూడా క్రీస్తు ద్వారానే. క్రీస్తుప్రభువు నిచ్చెనలాంటివాడు. ఆదాము పాపము ద్వారా నరులు దేవుని ఇంటినుండి వెళ్ళిపోయారు, కాని నరావతారమెత్తిన క్రీస్తు ద్వారా మళ్ళీ దేవుని ఇంటికి చేరుకుంటాం. మత్తయి 9:12-13 వాక్యం ఇలా సెలవిస్తుంది. "వ్యాధిగ్రస్తులకే కాని ఆరోగ్యవంతులకు వైద్యుడు అక్కరలేదు కదా". కనుక నేను పాపులకోసమే వచ్చాను. కాని, నీతిమంతులను పిలుచుటకు రాలేదని ప్రభువు చెప్తున్నారు.

**తామస్ అక్వినాస్:** మనుష్యవతారం ఎందుకు త్వరగా జరగలేదు. జన్మపాపమ తర్వాత అనేక వేల సంవత్సరాల తర్వాత ఎందుకు జరిగింది అనేది రెండు కారణాల ద్వారా వివరిస్తున్నారు.

మొదటగా సృష్టికర్త జ్ఞానంలోను మంచితనంలోను మనిషి పాలుపంచుకుంటాడు. సత్యాన్ని మంచిని దృష్టిలో ఉంచుకొని మనిషికి తన చర్యలపై ఆధిపత్యాన్ని తననుతాను నియంత్రించుకునే సామర్థ్యాన్ని దేవుడు అతనికి ఇచ్చాడు.

ఆదిమ నైతిక భావాన్ని సహజ చట్టం అభివ్యక్తం చేస్తుంది. ఈ నైతిక భావం వలన మంచిచెడులను సత్యాసత్యాలను హేతువు ద్వారా గ్రహించే సామర్థ్యం మనిషికి లభిస్తుంది. ప్రతిమనిషి ఆత్మపై సహజ చట్టం వ్రాయబడి ఉంది. ఎందుకంటే మంచిని చేయమని పాపాన్ని మానమని మానవుని హేతువు ఆజ్ఞాపిస్తుంది.

ఏదేను తర్వాత పాపము బాబేలు మానవగర్వం అనేది గొప్పదైన పాపముగా ఉన్నది.

అస్సీరియా రాజులు దాడులు వలన ఇస్రాయేలేయులు ఎంతో వ్యధ చెందారు. వారు యావే దేవుని (యెష 64:1) ప్రకారం ఇలా ప్రార్థించారు. "నీవు ఆకాశమును

చీలుకుని క్రిందికి దిగిరావేల? అపుడు కొండలు, నిన్ను చూచి గడగడ వణుకును.” యెషయ ప్రవచనాలన్ని గురించే చెప్తున్నాయి. మానవుల దుర్మార్గం పై దేవుని తీర్పు క్రీస్తు ద్వారా చేయబడుతుంది. క్రీస్తు ద్వారానే నూతన సృష్టి జరుగుతుంది.

**రెండవదిగా:** పౌలు గలతీయులకు వ్రాసిన లేఖ ప్రకారం 4:4, ‘కాని కాలం పరిపక్వమైనపుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన ఒక స్త్రీ నుండి పుట్టెను. ఆయన ధర్మశాస్త్రమునకు లోనయ్యెను’. ఇక్కడ ఇలా వివరించబడింది. చాలా మంది అతనిని అనుసరింతురు. అతని గూర్చి బోధింతురు. కాని ప్రభువుని కలవాలి, చేరుకోవాలంటే సువార్త ప్రబోధం అవసరం ప్రభువు రెండవ రాకడ సమయంలో మనం ఆయనతో చేర్చుకొనబడుదుము.

మలాకీ ప్రవక్త చెప్తున్నారు. ఇదిగో దేవుని గొర్రెపిల్ల లోక పాపములను పరిహరించువాడు అన్ని క్రీస్తుగూర్చి ప్రవచించాడు. మలాకీ రాబోయే ప్రవక్త గురించి ప్రవచించాడు. ఏలియా బప్తిస్మ యోహాను ను తలపిస్తాడు. ఏలీయ క్రీస్తు రెండవ రాకడకు ముందుగా దర్శనమిస్తాడు అన్నది బప్తిస్మ యోహాను ద్వారా ఋజువైంది.

మలాకీ 4:5-6 ప్రభువు మహాదినము ఘోర దినము రాకమునుపే నేను ఏలీయాను మీయొద్దకు పంపుదును.

థామస్ అక్వినాస్ ఇలా అంటున్నారు: దేవుడు సరైనకాలంలోనే మానవుల మధ్య మనుష్యవతారమై జన్మించెను. తద్వారా చాలామంది రక్షించబడిరి అనుటకు అది గొప్ప అవకాశం.

విశ్వాసప్రమాణం గురించి ఇలా చెప్తున్నారు: దేవుడు అనంత పరిపూర్ణుడు, పవిత్రుడు, కేవలం తన మంచితనపు ప్రణాళిక ప్రకారం తన దివ్య జీవితంలో పాలుపంచుకోవడానికి నరుని సృష్టించేవాడు. అందుకే ప్రతీయుగంలో ప్రతీప్రదేశంలో మనిషికి చేరువవుతూ వచ్చాడు. తనను తెలిసికొని ప్రేమించేందుకు నరుని ఆహ్వానిస్తున్నాడు. పాపంవలన విడిపోయి, చెల్లాచెదురైన నరులనందరు

తన కుటుంబమైన శ్రీసభలో ఒకటి కావాలనిపిలుస్తున్నారు. ఈ పనిచేయుటకు తన కుమారుని పంపారు. తన కుమారునికి ఆయన ద్వారా పవిత్రాత్మలో మానవులందరు తన దివ్యజ్యోతి లోనికి వారసులు కావాలని ఆహ్వానిస్తున్నారు.

**దివ్య సత్ప్రసాదములోని పరమ రహస్యం:** పునీత తామస్ అక్వినాస్ వారికి దివ్యసత్ప్రసాదంలోని ప్రభుని ఎడల ప్రత్యేక గౌరవ భావం ఉంది. దివ్య సత్ప్రసాదం మందసము ఎదుట మోకరించి ఆరాధించేవాడు. యేసుప్రభుని దైవత్వం మరియు మానవ హృదయము స్పందన చెందుతూ మందసంలో నుండి విన్పిస్తున్న అనుభూతిని చెందేవాడు. దివ్యసత్ప్రసాదము క్రీస్తు ప్రభుని కల్వరిబలికి చెందినది. మన కోసం క్రీస్తు బలి ఆయెను. కావున, దివ్యసత్ప్రసాదం కల్వరి బలికి సంబంధించినది కావున, దైవసాన్నిధ్యం ఉంటుంది.

మనము తండ్రి దేవుని చేరుకోవాలి అంటే క్రీస్తే మార్గం, సత్యం జీవంనైయున్నాడు. తోమాసు అక్వినాసుగారు ఇలా వివరిస్తున్నారు. క్రీస్తు మనుష్యవతారం, పాటులు మరియు ఏడు దేవద్రవ్యానుమానముల గూర్చి వివరిస్తు, 'దైవవాక్కు మానవరూపం దాల్చి మానవులందరిని దేవునియందు విశ్వాసముంచునట్లు చేసి చివరకు మోక్షాన్ని చేర్చుతాయి'. కావున, మనం వీలైనపుడు దివ్యసత్ప్రసాద సాన్నిధ్యంలోకి వెళ్ళాలి. అక్కడ ప్రభువుని ఆరాధించాలి.

**దివ్యసత్ప్రసాదం క్రైస్తవ ప్రజలను ఐక్యపరుస్తుంది:** మనమందరం ఒకే ఆత్మను స్వీకరిస్తాము ఆ ఆత్మద్వారా మనలో మనం ఐక్యమౌవుతాము. ఈ దివ్యసత్ప్రసాదం ద్వారా శ్రీసభలో సభ్యులమైనపుడు ప్రభువు మన హృదయాలను తన సాన్నిధ్యంతో నింపుతాడు. మనలను తనతో ఐక్యపరచుకొంటాడు. ఈ భోజనం మనలను తోడి నరులతో ఐక్యపరుస్తుంది. తామస్ అక్వినాస్ భావాల ప్రకారం క్రీస్తుతో కూడా అతని ఆధ్యాత్మిక శరీరమైన శ్రీసభతో ఎక్కువగా ఐక్యమవుతామని చెప్పారు. మరియు అతని భావాల ప్రకారం ఈ సంస్కారం ప్రధాన ఫలితం సోదరప్రేమ.

తామస్ అక్వినాస్ వారు ఈ సంస్కారంలేనిదే రక్షణలేదని తెలిపాడు. అనగా ఈ సంస్కారాన్ని మనం స్వీకరించి ఉండకపోయినా దాని ప్రధాన ఫలితైన సోదరప్రేమను స్వీకరించి ఉండాలి. ఇదిలేనిదే మోక్షప్రాప్తి లేదు.

ఇలాంటి దివ్యభోజనాన్ని స్వీకరించాలంటే మనతరపున మనకు ఎంతో భక్తి ఉండాలి. ఆ భోజనం ఎంత శక్తిగలదైనా మన సహకారంలేనిదే పనిచేయదు. మన భక్తిలో రెండు అంశాలు ముఖ్యం. దైవప్రేమ, సోదరప్రేమ. ఈ విధమైన ప్రేమతో దివ్యసత్ప్రసాదాన్ని భుజించేవాడు మృత్యువును జయించి మోక్షాన్ని చేరుకుంటాడు.

## క్రీస్తు ద్వారా స్వేచ్ఛ మరియు దృశ్యరూపం : డన్స్ స్కోటస్ ప్రకారం

మనుష్యవతారము నుండే మానవ రక్షణ ప్రారంభమయింది. సృష్టి అంతటిని రక్షించుటకోసమే ఈ మనుష్యవతారము జరిగింది. మనుష్యవతారము ఓ జ్యోతిలాంటిది. దేవుడు వెలుగు. అతడు నరులు సమీపించలేని తేజస్సులో నివసిస్తూ వుంటాడు. క్రీస్తు మనుష్యవతారం చేకొనడం ద్వారా దేవుని వెలుగు మన నేత్రాల మీద కాంతివంతంగా ప్రకాశించింది. మనుష్యత్వం మాటున దివ్యత్వం దాగి ఉంది.

**క్రీస్తు ద్వారా స్వేచ్ఛ** : క్రీస్తు తన మరణం ద్వారా మానవులందరికి రక్షణ సంపాదించాడు. దాస్యబంధనానికి కారణమైన పాపం నుండి విమోచించాడు. స్వేచ్ఛకోసం క్రీస్తు మనల్ని విముక్తుల్ని చేసాడు. ఆయనయందు మనకు మనలను స్వతంత్రులను చేసే సత్యంతో సమైక్యత ఉంది. స్వేచ్ఛకోసం క్రీస్తు ప్రభువు మనలను విమోచించాడు. స్కోటస్ భావం ప్రకారం ఆదాము పాపము చేయకపోతే క్రీస్తు మానవ రూపం దాల్చి ఈ లోకానికి వచ్చెడివాడా? దేవుని మనుష్యవతారం వలన దేవుని నిజమైన ఉద్దేశ్యం ఏమై ఉండాలా? ఎందుకు ఆయన నరరూపం దాల్చాలి?

స్కోటస్ అభిప్రాయం ప్రకారం దేవుడు మానవరూపం దాల్చుటకు అతని మంచితనం మరియు ప్రేమే కారణం. దేవుని ప్రేమ పవిత్రమైనది. స్వార్థరహితమైనది కావున, ప్రపంచంలోని అన్ని జీవులను సృష్టించుటకు కారణమైనది మనుష్యవతారం , ఓ ప్రేమ సంఘటనం. నరున్ని సందర్శించడానికి దేవుడు క్రీస్తుద్వారా పరలోకం నుండి భూలోకానికి దిగివచ్చాడు. ఆదాము పాపం ద్వారా నరులు దేవుని నుండి దూరమైపోయారు. క్రీస్తుద్వారా మళ్ళీ దేవుని వైపు నరజాతి తిరుగుతుంది. ఇది దైవ సంకల్పం.

**రక్షణలో దాగిఉన్న సత్యం :** తండ్రి క్రీస్తుద్వారానే మనలను రక్షించేది. క్రీస్తు ద్వారా, క్రీస్తునందు తండ్రి మనకు ప్రత్యక్షమవుతాడు. దేవుడు తనను తాను నరులకు తెలియపరచుకొనట. తన భోదల ద్వారా, చేతల ద్వారా క్రీస్తు తండ్రిని మనకు బయలుపరుస్తాడు.

ఆదాము పాపం ద్వారా మానవజాతి తండ్రి నుండి దూరమైపోయింది. క్రీస్తు ద్వారా మరల తండ్రి రాజీపర్చుకోగోరాడు. తండ్రి రహస్య ప్రణాళిక అంటే ఈ రక్షణ కార్యమే. పాపానికి పాల్పడకుండా తొలినరుని దేవుడు ఎందుకు అడ్డగింపలేదు? అన్నది స్కోటస్ ప్రశ్న. అయితే పతనం తర్వాత కూడా మానవుడు మంచిగా జీవించగలడు, అది క్రీస్తుద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. దేవుని ప్రేమవలన ప్రపంచం రూపుదిద్దుకుంది. ప్రపంచం పాపంలో పడిపోయింది. పాపదాస్యం నుంచి క్రీస్తు ప్రభువు విముక్తి చేసాడు. క్రీస్తు మినహా దేవునికి మరో సత్యం లేదు. మానవులను పరిశుద్ధపరచే ఆయన రక్షణ కార్యమే రక్షణ సంస్కారాలు. పాపపు చీకటిలోంచి మనలను వెలుగులోని తేవాల్సిన అవసరం ఉంది. మనం దేవుని పుత్రులుగా మారడం కోసం క్రీస్తు ప్రభువు నరునిగా అవతరించారు. ఈ ప్రపంచం అంతా క్రీస్తుతో నిండి ఉంటుంది. క్రీస్తు దేహంలాంటింది. కావున ప్రతీజీవి క్రీస్తును పోలి సృష్టించబడింది. ప్రతీజీవిలోను క్రీస్తు ప్రత్యక్షమవుతుంటారు.

## క్రీస్తు గురించి తామస్ అక్వినాస్ మరియు స్కోటస్ సారుప్యములు

| అక్వినాస్ | స్కోటస్ |
|---|---|
| 1. మనుష్యవతారము తప్పనిసరి అని ఊహించుట<br>2. దేవుని సమస్త సృష్టి అనగా సృష్టి, యథార్థత పరిణామము సృజించ గల ప్రేమ సంఘము ను ఏకం చేయగల దేవుని ప్రేమ.<br>3. సృజించగల విమోచనం<br>4. దైవత్వాన్ని ప్రజలకు అందించటం ద్వారా తెలియచేసెను. | 1. మనుష్యవతారము దేవుని గొప్పదైన మంచితనము, మానవు లపై ప్రేమ ఆధారముగా జరిగింది.<br>2. దేవుడు పరిపూర్ణ ప్రేమామయుడు సంకల్పమనేది ప్రేమ ద్వారా చూపిస్తున్నాడు.<br>3. సృష్టి, రక్షణకు క్రీస్తు కేంద్రబిందువు.<br>4. క్రీస్తు మనుష్యవతారం మానవుల రక్షణ కొరకే |

## క్రీస్తు గురించి తామస్ అక్వినాస్ మరియు స్కోటస్ - తారతమ్యాలు

| అక్వినాస్ | స్కోటస్ |
|---|---|
| 1. విరిగినలిగిన మానవులను మరియు సృష్టిని విమోచించడం<br>2. మానవుల రక్షణ తప్పనిసరి అయింది.<br>3. దేవుని యొక్క మహిమ కాంతిచే మనుష్యవతారం సంభ వించింది కాని పాపములో కాదు.<br>4. మనుష్యవతారము అనేది మానవు లందరి పాపములనుతొలగించుట కొరకు అనేది ప్రధాన ఉద్దేశము. | 1. దైవ ప్రేమ గుర్తించగలం<br>2. క్రీస్తు తను స్వయముగా ఈ లోకానికి వచ్చారు.<br>3. క్రీస్తు శ్రమలు పొందింది మానవు లందరిని రక్షించుట కొరకు<br>4. దేవుని మనుష్యవతారము మానవు లపై దేవుని మంచితనం ప్రేమే కారణం. |

మధ్య యుగ క్రీస్తు శాస్త్రం - 2

# ప్రాయశ్చిత్త సిద్ధాంతము

## (ఆన్సెలమ్ మరియు బోనవెంచర్)



బ్రదర్ గోన పీటర్

### సంతృప్తి సిద్ధాంతం - ఆన్సెలమ్:

అనిశాలమ్ ఇటలీలో అవోస్టా ప్రాంతంలోక్రీ.శ. 1033లోజన్మించిరి. ఇతను ఇటలీకి సంబంధించిన తత్వవేత్త. కాంట్రబరి యొక్క ఆర్చ్బిషప్ అయ్యెను. దేవుని మనుగడ నిజమైన దాని మీద ఆధారపడెనని వర్ణించెను. మంచితనము ప్రపంచములోని మంచితనము మీద ఆధారపడి ఉన్నదని, అదే దేవుడని తెలిపెను. యేసు ప్రాయశ్చిత్త బలి మీద పుస్తకమును వ్రాసెను. క్రీస్తు మరణము సాతానుకి కప్పముగా చెల్లింపబడినది. ఇట్లు మానవులందరి పాపము బంధింపబడెనని ఈ సిద్ధాంతము తెలుపుతుంది. పాపక్షమాపణ దేవుని వలనే తప్ప ఎవరి వలన కాదు కనుక దేవుని కుమారుడే మానవునిగా వచ్చెననెను. "దేవుని కుమారుడు నరునిగా ఎందుకు జన్మించాడు?" అనే గ్రంథంలో విశ్వాసము అవగాహనను కోరుతుంది. తాను ఎవరిని నమ్మాలో అతన్ని గురించి మరింత తెలుసుకోవడానికి

విశ్వాసి ఆశిస్తాడు. క్రీస్తు మనుష్యవతారము ద్వారా పతనమైన మానవజాతి తన్నుతానే ఉద్ధరించుకోగలిగింది. అసలు మనుష్యవతారము అవసరం లేకుండా

దేవుడు నరుల పాపాలను పరిహరించవచ్చు. కాని, ఈపద్ధతిలో మన స్వాతంత్ర్యాన్ని తగ్గించినట్లవుతుంది. నరులు తమ పాపాలకు తామే పరిహారం చేసుకుంటే వాళ్ళకు గౌరవంగా ఉంటుంది. అయితే పతనమైన మానవజాతి తమ పాపాలకు తామే పరిహారం చేసికోలేదు. కనుక, దేవుడు పాపరహితుడైన క్రీస్తును నరజాతిలోకి ప్రవేశించాడు.

ఆన్సెలమ్ పశ్చాత్తాప సిద్ధాంతం: అనిశాల మ్తాత్విక వివరణలను ఇచ్చిన తర్వాత దేవుని కుమారుని నరావతారం గురించి ఐదుదశలలో తెలియచేస్తాడు.

- మొదటిది: పాపము మనిషిని దేవుని నుండి దూరంచేసింది. దేవుడు మానవుని రక్షించడానికి క్రీస్తును ఈలోకానికి పంపి క్రీస్తు ద్వారా మరలా దేవుని చేరుకోవాలని దేవుని కోరిక.
- రెండవది : దేవుడు తన ప్రణాళిక ప్రారంభించి పరిపూర్ణత పొందుటకు, రక్షణ సాధించుటకు మనుష్యవతారం ఓనిబంధన లాంటిది.
- మూడవది : పాపంనుండి దేవునికి దూరమైన మానవ జాతి తిరిగి క్రీస్తుద్వారా దేవుని చేరుకోవాలి.
- నాలుగవది: మానవుడు పాపం చేయుటవలన తనకుతానుగా పాపాల పరిహారం చేయలేకపోతాడు కనుక క్రీస్తుద్వారా పాపాలను పరిహరించుకోవాలి.
- ఐదవది: దేవుడు పాపపరిహారం కోసం తన కుమారుని ఈ లోకంలోకి పంపి శిలువ మరణం ద్వారా ప్రపంచాన్ని పాపదాస్యం నుండి విముక్తిచేసారు.

**దేవుని రక్షణ ప్రణాళిక :** దేవుడు చేసిన కార్యాలను ఆసరాగా చేసుకొని నరుడు తన సహజహేతుశక్తిని ఉపయోగించి దేవుని గురించి రూఢిగా తెలుసుకోగలడు. మరో కోవకు చెందిన పరిజ్ఞానము కూడా ఉంది. ఈ జ్ఞానాన్ని నరుని స్వశక్తులు, సామర్థ్యాలు అందివ్వలేవు. తన ప్రేమను, మంచితనాన్ని ప్రదర్శించే దివ్యప్రణాళికను

వివరించాడు. దేవుడు తన కుమారుడు ప్రభువైన యేసుక్రీస్తును, పవిత్రాత్మను ఈలోకానికి పంపాడు. ఈఇద్దరి రాకతో తన ప్రణాళికను దేవుడు బయలుపరిచారు. తండ్రిని నిగూఢరహస్యాన్ని ఆయన ప్రేమను బయలుపరచిన దానిలోనే మనిషి తనను తాను తెలసుకోనున్నట్లు తన ఉన్నతమైన పిలుపును వెలుగులో చూసికొనునట్లు క్రీస్తు చేసారు. క్రీస్తు కనిపింపని దేవుని ప్రతరూపం ఆ క్రీస్తునందే దేవుని రూపంలో మనిషి సృష్టింపబడినాడు. పాపం వలన మానవునిలో విరూపమైన దేవుని రూపాన్ని క్రీస్తునందు తిరిగి పునరుర్ధరింపబడింది. కృపావరం వలన ఉన్నత స్థితిని పొందింది. దేవుడు ప్రేమతో నరుని సృష్టించాడు. పాపం వలన చెల్లాచెదురైన నరులందరిని దేవుని వద్దకు చేరాలని తన కుమారుని ముక్తిదాతగా పంపారు. క్రీస్తు కూడా తండ్రిపట్ల ప్రేమచేత సిలువ మరణానికి సిద్ధమయ్యారు. ప్రజలందరిపట్ల ప్రేమవలన క్రీస్తు సిలువ మరణం చెందారు. కావున అనిశాలమ్ ఆలోచన ప్రకారం మానవుడు చేసిన పాపం వలన దేవుని కోపాగ్నికి గురైన మానవులను రక్షించడానికి క్రీస్తు తన మరణం ద్వారా రక్షణ తెచ్చాడు.

## పరిపూర్ణత సిద్ధాంతం - బోనవెంతూర్:

టస్కనీ ప్రాంతంలోని బాగ్నోర్డియోలోజన్మించారు. ఫ్రాన్సు దేశంలోని పారిస్లో వేద తర్కశాస్త్రాలను చదువుకున్నారు. యేసు ప్రభుని మనుష్యవతార రహస్యం పరిపూర్ణత అనే వేదాంతాన్ని వివరించారు. పరిపూర్ణ విశ్వాసం వలన మానవ రక్షణ జరుగుతుంది. పాపం నుండి విముక్తి కూడా మనుష్యవతారం వలన కలుగుతుందని ఇతని భావన.

మనుష్యవతారము–పరిపూర్ణత: దేవుడు ఆది మద్యాంతర రహితుడు. సృష్టికి ముందున్నవాడు. విశ్వమును సృష్టించిన తర్వాత చివరిగా మానవున్ని సృష్టించాడు. దేవుడు మనిషిగా జన్మించినట్లయితే దేవుని పనులు పరిపూర్ణం చేయబడతాయి. కావున దేవుడు క్రీస్తు రూపమున ఈలోకానికి వచ్చి దేవుని పనులు పరిపూర్ణతకు తీసుకురాబడ్డాయి. ఈ లోకసృష్టి అంతా త్రియేక దేవునితో సంబంధం కలిగి ఉంది. బోనవెంతూర్ప్రకారం త్రియేక దేవుని మంచితనం లోకం అంతా

తెలుసుకుంటుంది. తండ్రి దేవుని సంభాషణాత్మకమైన వాక్కులో మంచితనం ఉన్నది అని వర్ణించాడు. తండ్రి దేవుని మరియు కుమారుడైన క్రీస్తుమధ్య ఉన్న అనంతమైన ప్రేమను వ్యక్తీకరించాడు. ఈ ప్రేమనుండే సృష్టి ఉద్భవించింది. సృష్టి తప్పని సరిగా అనంతమైనది. ఈవిశ్వంలో మానవుడు చేసిన పాపం వలన సృష్టి అంతా పాపానికి గురి అయింది. కావున, దేవుని మనుష్యవతారం అవసరమైనది. దేవుడు మానవునిగా క్రీస్తురూపంలో ఈలోకానికి రావడం అంటే వాక్కు మానవ రూపందాల్చి ఈలోకానికి అంటే సృష్టికి పరిపూర్ణత తీసుకురావడం జరిగింది.

దేవుని రక్షణ ప్రణాళిక: సృష్టి మరియు పరిణాత్మకమైన క్రీస్తుతత్వమునకు ఆధారాన్ని ఇస్తుంది. త్రియేక దేవుని ప్రేమ వలన క్రీస్తును ఈలోకానికి మానవడై రావడం జరిగింది. దేవుడు పరమ రహస్యమైనప్పటికి ఆయన మనలను గాఢంగా ప్రేమించారు. మానవ జీవితానికి అంతిమ గమ్యం దేవుడు. తన అనంతమైన ఆనందంలోను నిత్యమహిమలోను మనం పాలు పంచుకోవాలని దేవుడు కోరుతున్నాడు. అందుకే మనల్ని తన దగ్గరకు చేర్చుకోడానికి దేవుడు తన కుమారుని పంపించారు. వాక్కు మానవ రూపం దాల్చింది. వాక్కు మానవ రూపందాల్చక ముందే ఉనికి లోనికి వచ్చింది కావున, వాక్కును వదలి వేయడం ద్వారా అంటే దేవుని వాక్కును వినకపోవడం ద్వారా, విధేయించక పోవడంద్వారా మానవజాతి అపరాధ భావానికి గురైంది. కావున వాక్కు మానవ రూపం దాల్చడం ద్వారా దేవునికి మానవునికి మధ్య మధ్య వర్తిత్వం ద్వారా అపరాధభావం నుండి విడుదల చేసింది. మాటల రూపంలో చర్యల రూపంలో ఏకకాలంలో దేవుడు తనను తెలియపరచుకున్నారు. క్రమపరిణామంలో నరుని తనను తెలియచేసికున్నాడు. నరావతారం ధరించిన యేసు ఆయన ప్రభోదంలో దేవుడు తనను తెలియపరచుకున్నారు. అలా తెలియపరుచుకోవడానికి నరునిదశల వారీగా సిద్ధం చేసారు దేవుడు. పాపాన్ని అధిగమించి పాపవిమోచనాపనికి క్రీస్తు ఈలోకానికిరావడం జరిగిందని బోనెవెంతూర్చెప్పున్నారు. ఈవిధంగా

పాపవిముక్తియొక్క భావన క్రీస్తుప్రాముఖ్యతను చెప్పడం, తద్వారా మోక్షం యొక్క విస్త ృతదృక్పథాన్ని వివరిస్తుంది. విశ్వసృష్టిని సంపూర్ణము చేయాలంటే దేవునిప్రేమయే ముఖ్యకారణం అనే వాస్తవాన్ని గుర్తించగలము.

**అనిశాలమ్, బోనవెంతూర్మధ్య ఉన్న విభిన్న మరియు సమతుల్య సూచనలు:**

| అనిశాలమ్ | బోనవెంతూర్ |
|---|---|
| 1. అన్సెల్మ్మనుష్యవతారం గురించి పరిహార సిద్ధాంతంగా మాట్లాడుతాడు. | 1. బోనవెన్చర్మనుష్యవతారం గురించి పరిపూర్ణమైన అమరికగా మాట్లాడుతాడు. |
| 2. దేవుని మరియు విశ్వం నుండి మనిషిని దూరం చేసేది పాపం అని అన్నాడు | 2. విశ్వాన్ని ప్రభావితం చేసేది అపరాధం అని చేసేది పాపం అని అన్నాడు. |
| 3. మనుష్యవతారం అవసరమని అన్నాడు. | 3. మనుష్యవతారం సరిగ్గా సరిపోతుందని అన్నాడు. |
| 4. పావమును తొలగించి విశ్వమును పరిపూర్ణ పరచానికి మనుష్యవ తారం అవసరం | 4. అపరాధాన్ని తొలగించి విశ్వాన్ని పరిపూర్ణం చేయుడానికి మనుష్యవతారం అవసరం అన్నాడు. |
| 15. అతని ప్రకారం మనుష్యవతారం ద్వారా పాపాన్ని తొలగించి, దేవునితో మనిషి మరియు విశాన్ని పరిపూర్ణంగా విశ్వాన్ని పునరుద్ధరించడం జరిగింది. | 5. అతని ప్రకారం మనుష్యవతారం అపరాధాన్ని తొలగించి విశాన్ని పరిపూర్ణంగా చేయుడానికి జరిగింది. |

**విభిన్న సూచనలు :**

| అనిశాలమ్ | బోనవెంథూర్ |
|---|---|
| 1. అతని ప్రకారం మనుష్యవతారం పాపాన్ని తొలగించడంకోసం.<br>2. మనుష్యవతారం పాపవిముక్తి కోసం<br>3. మనవాళిని విమోచించడం అవసరం అని అన్నాడు. | 1. అతని ప్రకారం మనుష్యవతారం సృష్టించిన. విశ్వాన్ని పూర్తి చేయడానికి కోసం.<br>2. మనుష్యవతారం విశాన్ని పరిపూర్ణం చేయడం కోసం.<br>3. విశ్వాన్ని పరిపూర్ణం చేయడం అవసరం అన్నాడు. |

**ముగింపు:**

విశ్వంలో ఉన్న ప్రతీదీ పాపం మరియు దేవుడు నుండి విముక్తికోసం మూలుగులు విశ్వం మొత్తాన్ని పరిపూర్ణంగా చేయడానికి ఒకరిని పంపాలని కోరుకున్నారు. ఒక మధ్యవర్తి మరియు మధ్యవర్తిత్వం వంటినేను కాబట్టి మానవ అవతారం ఉంది. దేవుడు యొక్క కుమారుడైన సరైన జ్ఞానం. పోలిక మరియు దేవుని కుమారుడికి మనిషికి పునరుద్దరించడానికి మరియు మనిషికి దేవునికి మధ్యనెలల్లో ఉండటానికి ఇది మధ్యవర్తికి సంబంధించినది. కానీ, రెండింటిని ఉత్పత్తి చేసే వ్యక్తి కంటే తగిన మధ్యవర్తి మరొకరు ఉండలేరు. లేదా తండ్రి తనను తాను ఆనందించుకునే పదం కంటే దేవుని జ్ఞానానికి మనిషిని పునరుద్ధరించడానికి దేవుని కుమారుడు తండ్రికి కట్టుబడి ఉంటాడు మరియు మానవ జాతి యొక్క ఈఅపరాధ భావాన్ని తొలగించడానికి బాధతో మరణించారు. ముగింపులో దేవుడు మరియు మనిషి మధ్య దూరాన్ని తొలగించడానికి మరియు విశ్వాన్ని పరిపూర్ణం చేయడానికి మనవ అవతారం అవసరమని నేను చెప్పగలను.

# సంస్కరణ యుగంలో క్రీస్తు శాస్త్రము

## (Christology in the Reformation Period)

**ప్రొటెస్టెంట్ ఉద్యమము:**



బ్రదర్ పి. హృదయరాజ్

ఇది మొట్టమొదటిగా మార్టిన్ లూధర్ చే ప్రారంభమయినది. దీనిలో ముఖ్యంగా "నీతిమంతులు విశ్వాసము వలన జీవింతురు" అని పునీత పౌలు పలికిన వాక్యము ఈ ప్రొటెస్టెంట్ ఉద్యమనికి మూలం అయింది. మార్టిన్ లూధర్ కు ఆ సమయంలో మద్దతు పలికిన వారందరు ప్రొటెస్టెంట్ ఉద్యమ కారులుగా పిలువబడ్డారు. మార్టిన్ లూధర్ వేదాంతమును మరియు నూతన నిబంధన గ్రంధములను వ్రాసెను. లూధరు రాసిన తన బోధనలో ముఖ్యంగా "కృప వలననే రక్షణ లభిస్తుంది" అని, "బైబిల్ మాత్రమే ప్రతి విశ్వాసికి మూలం" అని తెలియజేస్తుంది. దీనిలో దేవునికి మానవునికి మధ్యవర్తి క్రీస్తు అని పరిశుద్ధాత్మ విశ్వాసుల నడిపింపులో దోహదపడుతుంది అని తెలియజేస్తూ... దేవుడు యాజకులతో తన వాక్యము ద్వారా, మాట్లాడును మరియు ప్రార్థనద్వారా, పాటలద్వారా దేవునితో వారు నేరుగా సంభాషిస్తారు అని ఈ ఉద్యమం తెలియజేస్తుంది.

**సోసియనిజం యొక్క హేతువాదం:** హేతువాదం ఉద్యమములో సోసియనిజం ఒకటి. ఇది ఫేస్టన్ సోసినస్ పేరున స్థాపించబడినది. ఇతడు ఇటలీ దేశస్థుడు. ఈయన 1539-1604 వరకు పోలండులో తన జీవితము

ఎక్కువగా గడిపాడు. ఈయన ప్రత్యేకముగా వ్యతిరేక పద్ధతి అవలంబించారు. ఈ సోసియనిజంలో ముఖ్యంగా "క్రీస్తు మానవుడనియు, తన తండ్రికి విధేయత చూపించాడని, అటు తరువాత ఆయన అంతములో ఆయన దైవముగా భావింపబడెను అని బోధిస్తుంది. మరియు ఏ వ్యక్తి దేవునికి విధేయుడై క్రీస్తు మాదిరి జీవిస్తూ దీనత్వమును కలిగి క్రైస్తవుడుగా జీవించినయెడల తన పాపాములకు ప్రాయశ్చిత్తము పొంది క్రీస్తులో జీవిస్తాడు. ఇది కేవలం భక్తి విశ్వాసం మీద ఆధారపడి ఉంటుంది. ఇదే దీనికి నిదర్శనం.

## ఆర్థోడక్స్ (సనాతన సంఘములు) నిరసనవాదం యొక్క పునరుజ్జీవనం:

మారిన్ లూథర్ వలన కలిగిన మతోద్ధారణ వలన క్రైస్తవ మతంలో గొప్ప మార్పులు వచ్చాయి. అందువల్లనే క్రైస్తవత్వం రెండు విధలుగా విభజించబడింది. వీటిలో కొన్ని స్యాంగాలు తొలగించబడ్డాయి. దేనికి దానికి మార్పులు వెలుబడ్డాయి. అది ఆరాధనలు ద్వారా కాని, వాక్య పఠనల ద్వారా కాని, కీర్తనల ద్వారా కాని, ప్రార్థనల ద్వారా కాని ఈ సంఘులకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

## క్రీస్తు శాస్త్రం:

ప్రొటెస్టెంటు నాయకులు తిరుసభ వేదసత్యాల్లో తప్పులు చూపించారు మరియు వారు తిరుసభ నుండి విడిపోయి కొత్త శాఖలను స్థాపించారు. అప్పుడు కతోలికులకు ఇది సవాలుగా మారింది. వాళ్ళు విడిపోవటంమే కాకుండ ప్రజలకు వారు తమ వేద సత్యాలను తెలియచేస్తారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశాలు రెండు, అది మొదటిది పొటెస్టెంటు నాయకులు తిరస్కరించిన తిరుసభ వేదసత్యాలను సవరించుట. రెండవది విశ్వమహాసభలో భోదించిన సూత్రలను తెలియజేయుట. కాని లూథర్ భావాల ప్రకారం మనలోని దురాశలు, జ్ఞానస్నానం వలన తొలగిపోతాయని తెలియజేసాడు.

ట్రెంట్ సభలో ఈ వాదాన్ని ఖండించి జ్ఞానస్నానం వలన ఒక దురాశలే కాకుండ మనలోని జన్మపాపం, స్వీయ సాపం కూడా తొలగిపోతాయని వాదించింది.

మరియు పూజబలి ఫలితం ఉత్తరించు స్థలంలో ఉన్న ఆత్మలకు కూడా తోడ్పడుతుంది అని ఈ ట్రెంట్ సభ బోధించింది.

మధ్యయుగంలో 12, 13వ శతాబ్దాలలో ప్రజలు క్రీస్తు జీవితాన్ని, శ్రమలను ధ్యానం చేసుకోవడం ద్వారా వారు ఎన్నో మేలులను పొందారు. మరి ముఖ్యంగా యాజకుడుగా క్రీస్తు సిలువపై ఆత్మార్పణ చేసుకుని ప్రజలను పవిత్రపరిచాడు. క్రీస్తు ప్రభు శిలువ మీదపలికిన పలుకులు "ఓ దేవా ఓ నా దేవా నన్నేల చేయి విడిచితివి" అని పలికిన విధంగా ప్రతి విశ్వాసి కూడా, "ప్రభూ నీ కోసం నా ప్రాణాలు అర్పిస్తాను" అని సువార్తను బోధించాలి. మరియు ఆ అనుభవాన్ని పొందాలి.

## కతోలిక భక్తి మరియు ఆధునిక ప్రపంచంలో దైవశాస్త్రానికి సంబంధించిన క్రీస్తు శ్రమలు:

తాను తండ్రి నుండి పంపబడినది తన ప్రాణ సమర్పణ ద్వారా ఈ లోకంలో ఉన్న అందరిని రక్షించి తండ్రి దగ్గరకు చేర్చుట కొరకే దీనిని మనం మార్కు 15:34 లో చూస్తాం. అదే విధంగా శిలువపై పలికిన వాక్కులు కీర్తన 22:1వ వచనాన్ని చూస్తాం . మరియు ప్రభువు సిలువ మీద ఉన్నప్పుడు తనను హింసించి వారి కొరకు మరియు మన అందరికోసం ప్రభువు తండ్రి దేవుని వేడుకుంటున్నారు.

## పవిత్ర గ్రంథంలో సంప్రాదయం యొక్క విశ్వ వ్యాప్తత :

కొత్త నిబంధన గ్రంథము ముఖ్యంగా రక్షణ గూర్చి బోధిస్తుంది. పునీత పౌలు తన లేఖలలో నీతిమంతుల గురించి వివరిస్తాడు. మరియు పౌలు ముఖ్యంగా ఆదాముకు క్రీస్తుకు మధ్య గురించి తెలియజేస్తాడు. పాపము ఈ లోకానికి ఒకరి ద్వారా వచ్చింది. ఆ పాపము ద్వారా మరణం వచ్చింది. కాని క్రీస్తు ద్వారా మనం జీవం పొందుతాము. మనం విశ్వాసులు కాకముందు మనం సహజముగా పాపము చేసిన వారము, మరియు దేవునికి మనకు మధ్య సత్సంబంధం అనేది లేదు. కాని మనం ఎప్పుడు అయితే క్రీస్తు నామంలో బాప్తిస్మం పొందామో ఆ

క్షణం నుండే మనం ఆయనకు చెందిన వారమయ్యాము. మరియు దీని ద్వారానే మన పాపలు తొలగిపోతాయి, కాని మన పాపాలు నిమిత్తం క్రీస్తు ఈ లోకానికి వచ్చి మన స్ధానంలో మరణించి మన పాపలను తుడిచిచేస్తాడు. మరియు ఆయనను విశ్వసించిన వారందరని ఆయన నిర్దోషులుగా లెక్కిస్తారు. లెక్కించటమే కాకుండ మనలను నూతన సృష్టిగా చేశాడు.

## పవిత్ర గ్రంథంలో విముక్తి యొక్క విశ్వ వ్యాప్తత:

ఇది కొర్నేలియస్నెస్ జన్సెయన్ అను నాయకుని పేరు మీద ప్రారంభమై అగస్టీన్ బోధనల వైపు తిరుగునట్లు చేసెను. దీనిలో ముఖ్యంగా పవిత్రత, మారుమనస్సు, మరియు కృప మొదలైన అంశాలు నొక్కివక్కాణింపబడినవి. జెన్సెనిజమ్ బోధనల ప్రకారం ప్రజలందరకు రక్షణ లేదు. ఎందుకంటే రక్షణ అందకి ఇవ్వబడలేదు. బైబిల్ ప్రకారం చూస్తే క్రీస్తు అందరికోసం మరణించారు. కావున దీనిని విశ్వసించిన వారికి మాత్రమే రక్షణ లభిస్తుంది. మరియు ఈ రక్షణ, కృప అన్యులకు లేదు. అయితే పోపు ఇన్నోసెంట్, పోపు క్లెమెంట్ దీనిని వ్యతిరేకించి వారి రచనలను ఖండించారు.

## అన్యమత ప్రపంచంలో ఘర్షణ:

విగ్రహారాధనచేయు మతస్థుడుగాని, నాస్తికుడుగాని సహజ చట్టం నియమాలను పాటిస్తు జీవిస్తే దేవుడు వారికి కృపను మరియు రక్షణ అనుగ్రహిస్తాడు. సహజ చట్టం నైతిక నియమాలను నిర్మించుకోవడానికి బలమైన పునాది వేస్తుంది. పరిశుద్ధ గ్రంథం క్రీస్తు మానవ రక్షణార్థం ఆయన చూపిన బాటను, బోధనలను మానవులకు అందిస్తుంది. దేవుడు మానవులకు వెల్లడించదలచుకున్న సత్యాలన్నీ యేసు ప్రభువులో ఉన్నాయి. సువార్తలో బోధింపబడిన మార్గాలలో మాత్రమే మనం ఆయనను కనుగొనగలము. ఈ సువార్త సుదూర దేశాలకు కూడా అందచేయబడాలి. దైవరాజ్యం నిర్మాణం నలుదిశల వ్యాప్తించేలాగ ప్రభు సువార్తను ప్రకటించాలి.

ఆధునికయుగ క్రీస్తు శాస్త్రం-1

# పరమువైపు పయనించు క్రీస్తుశాస్త్రం

## (కార్ల్ రహ్నేర్ యొక్క ట్రాన్సెండెంటల్ క్రిస్టాలజీ)



బ్రదర్ నందిగాం సురేష్

## పరిచయం

ఈ రోజు రోమన్ కాథలిక్ వేదాంతశాస్త్రం యొక్క అద్భుతమైన అంశాలలో ఒకటి వేదాంతపరమైన ప్రతిబింబం కోసం కొత్త, ప్రాథమిక మూలం యొక్క చర్చ. గ్రంథం, సాంప్రదాయం దాని చారిత్రక మరియు పిడివాద అంశాలలో మరియు తత్వశాస్త్రంలో అదనంగా, మానవ అనుభవం కాథలిక్ వేదాంత శాస్త్రంలో స్పష్టమైన మూలంగా మారింది. క్రైస్తవ మతం గురించి ప్రత్యేకంగా క్రైస్తవుడు యేసు క్రీస్తు. భగవంతుని యొక్క అతీంద్రియ స్వీయ-వ్యక్తీకరణ సూత్రప్రాయంగా లభిస్తుంది. ప్రతి వ్యక్తికి దయ యొక్క ప్రతిపాదనగా, క్రైస్తవులకు దైవీక స్వీయ-సమాచార ప్రక్రియ దాని లక్ష్యాన్ని మరియు యేసుక్రీస్తులో దాని పతాక స్థాయికి చేరుకుంటుంది. కాబట్టి ఈ రెండవ అధ్యాయంలో నేను క్రింద నుండి క్రిస్టాలజీ గురించి, అతీంద్రియ క్రిస్టాలజీ మరియు దాని అభివృద్ధి మరియు కార్ల్ రహ్నేర్ మరియు అతని సమకాలీనులు, సమాధానాలు-ప్రతిస్పందనల గురించి వ్యవహరించబోతున్నాను.

## 1. దిగువ నుండి క్రిస్టాలజీ

కార్ల్ రహ్నేర్ ఇరవయ్యవ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన మరియు అత్యంత ప్రభావవంతమైన కాథలిక్ వేదాంతవేత్త. అతని క్రిస్టాలజీని తీవ్రత యొక్క గొప్ప

కొలతతో తీసుకోవాలి. అతని వేదాంత పరిశోధనల యొక్క వివిధ సంపుటాలలో వర్గీకరించిన వ్యాసాలలో వ్యక్తీకరించబడినప్పటికీ, ముఖ్యంగా "అవతారం యొక్క వేదాంతశాస్త్రం" మరియు "ప్రపంచ పరిణామ దృక్పథంలో క్రిస్టాలజీ" చూడండి. రాహ్నర్ యొక్క క్రిస్టాలజీ యొక్క అత్యంత సమగ్రమైన మరియు క్రమబద్ధమైన ప్రకటన అతనిలో అందుబాటులో ఉంది క్రైస్తవ విశ్వాసం యొక్క పునాదులు. పాఠకుడికి ముందే హెచ్చరించబడాలి: విషయమును గ్రహించడం అంత సులభం కాదు. కానీ దాని సంక్లిష్టత దాని ప్రాముఖ్యతను తగ్గించదు.

క్రైస్తవ మతం గురించి ప్రత్యేకంగా క్రైస్తవుడు యేసుక్రీస్తు, రాహ్నర్ ప్రారంభంలోనే నొక్కి చెప్పాడు. శ్రీసభ యొక్క స్పష్టమైన బోధనతో దృఢమైన, చారిత్రక సంబంధాలు లేని ఎవరైనా అయితే, క్రీస్తు దయ వల్ల సమర్థించబడవచ్చు మరియు రక్షించబడవచ్చు అనే సూత్రానికి ఇది పక్షపాతం లేకుండా చెప్పబడింది. భగవంతుని యొక్క అతీంద్రియ స్వీయ-ప్రకటన సూత్రప్రాయంగా, దయ యొక్క ప్రతిపాదనగా, ప్రతి వ్యక్తికి లభిస్తుంది. కానీ క్రైస్తవునికి దైవిక స్వీయ-సమాచార ప్రక్రియ యేసు క్రీస్తులో దాని లక్ష్యాన్ని మరియు పతాక స్థాయికి చేరుకుంటుంది.

మరియు బాప్టిజంలో యేసు క్రీస్తు అని, మానవాళికి దేవుని అతీంద్రియ స్వీయ-సమాచార మార్పిడిలో నిర్ణయాత్మక మరియు వాతావరణ క్షణం అని. క్రిస్టాలజీకి సంబంధమైన ప్రాథమిక మరియు నిర్ణయాత్మక స్థానం, చారిత్రాత్మక నజరేయుడైన యేసుతో జరిగిన ముఖాముఖి ఉందని, అందువల్ల ఇది "ఆరోహణ క్రిస్టాలజీ" అని ఆయన వాదించారు. అదే సమయంలో, ఈ విధానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకుండా హెచ్చరించాడు. మన చరిత్రలోకి "పైనుండి" వచ్చే దేవుని ఆలోచనకు దాని శక్తి మరియు ప్రాముఖ్యత కూడా ఉంది. సమకాలీన పరిణామ స్పృహ వెలుగులో, మన ప్రారంభ స్థానం "పైనుండి" కాకుండా "దిగువ నుండి" ఉన్నప్పటికీ, ఆరోహణ మరియు అవరోహణ క్రిస్టాలజీ రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. పరిణామం గురించి రహ్నేర్ యొక్క భావన హెగెల్ చేత ఎక్కువగా ప్రభావితమైంది. పదార్థం మరియు ఆత్మ, అంతర్గతంగా ఒకదానితో ఒకటి

సంబంధం కలిగి ఉన్నాయని రహ్నర్ సూచిస్తున్నారు. వారు దేవుని అదే సృజనాత్మక చర్య నుండి పుట్టుకొస్తారు, మరియు దేవుని రాజ్యం యొక్క సంపూర్ణతలో వారికి ఒకే లక్ష్యం ఉంది. ప్రపంచం మరియు దాని చరిత్ర కదులుతున్నాయి, అనగా, పరిణామం, పదార్థం మరియు ఆత్మ యొక్క ఐక్యత వైపు, ఇది రహ్నర్ (హెగెల్ వంటిది) ఉన్నత స్థాయికి చేరుకుంటుంది .అంతకు మించినదిగా మారే సామర్థ్యాన్ని "స్వీయ-అధిగమించే సామర్థ్యం" అని పిలుస్తారు. ప్రపంచంలో మరియు మన వ్యక్తిగత చరిత్రలలో పనిలో ఇతర, సాపేక్ష కారణాలు ఉన్నాయి. చరిత్ర యొక్క దశ మరియు దిశను అర్థం చేసుకోవడానికి మేము ప్రయత్నిస్తున్నప్పుడు వీటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మనకు ఇప్పటికే అందుబాటులో ఉన్న మానవ వనరుల ద్వారా మనల్ని మనం మెరుగుపరుచుకునే మానవ సామర్థ్యం మనకు ఉంది. కానీ ఆ ప్రాపంచిక వనరులు, లేదా కారణాలు కూడా మొదటి సారి భగవంతునిచే సాధ్యమయ్యాయి. రహ్నర్ కోసం, "ఈ అంతిమ స్వీయ-పరివర్తన, ప్రాథమికంగా అధిగమించలేనిది, విజయవంతం అవుతుందని మరియు ఇప్పటికే ప్రారంభమైందని మేము హామీ ఇస్తున్నాము, దీనిని మనం "హైపోస్టాటిక్ యూనియన్" అని పిలుస్తాము. ఇతర మాటలలో, పదార్థం మరియు ఆత్మ యొక్క ఐక్యత , చరిత్ర యొక్క కదలిక సాధించేది, యేసుక్రీస్తులో పదం మరియు మాంసం యొక్క ఐక్యతలో దాని పతాక స్థాయికి చేరుకుంటుంది. అవతారంతో, చరిత్ర దాని "చివరి దశ" లోకి ప్రవేశించింది. ప్రపంచం యొక్క దైవికీకరణ జరుగుతోంది, కానీ ఇంకా లేదు పూర్తి. ఈ దశ యొక్క మరింత కోర్సు మరియు దాని తుది ఫలితం "రహస్యంగా కప్పబడి ఉన్నాయి."

## ౨. వేదాంతశాస్త్రంలో పారదర్శక పద్ధతి

అందువల్ల, యేసుక్రీస్తు రహస్యం వెలుగులో, మానవ వ్యక్తి పూర్తిగా పదార్థం లేదా పూర్తిగా ఆత్మ కాదని (ప్లాటోనిస్టులు వాదించినట్లు) కానీ పదార్థం మరియు ఆత్మ రెండింటినీ గ్రహించే ఒకే వాస్తవికత అని స్పష్టమవుతుంది. నిజమే, ఈ రెండు అంశాలు వారి నిజమైన సారాంశంలో మరియు వారి ఐక్యతలో

అనుభవించగలవు. అతను లేదా ఆమె దేవుని సన్నిధిలో నివసించే వ్యక్తిగా తనను తాను లేదా తనను తాను స్పృహలో ఉంచుకుంటాడు మరియు అతని మొత్తం జీవి దేవుని వైపు ఆధారపడి ఉంటుంది. ఆమె లేదా అతడు ఒక వ్యక్తి అయినందున వ్యక్తి చాలా ముఖ్యమైనది, ఒక వ్యక్తిగా అతని దృఢత్వం తప్పించుకోలేని విధంగా ఇవ్వబడుతుంది. పదార్థం కాకుండా, మానవ వ్యక్తి ప్రపంచాన్ని, ఇతర వ్యక్తులను లేదా తనను లేదా తనను తాను అనుభవించలేడు. నిజమే, మనలో మరియు ఇతరులలో ఉన్న ఆధ్యాత్మిక వాస్తవికతను మానవ వ్యక్తి అనుభవించలేడు. అందువలన, పదార్థం మరియు ఆత్మ మధ్య ప్రాథమిక పరస్పర సంబంధం ఉంది. వీరిద్దరూ కలిసి ప్రపంచం మరియు ప్రపంచంలోని మానవ వ్యక్తులు.

అందువల్ల మానవ వ్యక్తులు జీవన పదార్థం యొక్క స్వయం ప్రతిపత్తి. మానవ వ్యక్తులు కాకుండా, పదార్థం ఎప్పటికీ చైతన్యాన్ని సాధించలేదు, చాలా తక్కువ ఆత్మ చైతన్యం. భౌతిక ప్రపంచం యొక్క చరిత్ర ఈ విధంగా మానవజాతి చరిత్రతో ముడిపడి ఉంది. మానవజాతి ద్వారా భౌతిక ప్రపంచం తన లక్ష్యాన్ని చేరుకుంటుంది. ఎందుకంటే మనం ప్రకృతిని పరిశీలకులు మాత్రమే కాదు, ప్రకృతిలో ఒక భాగం కూడా, మన చరిత్ర భౌతిక ప్రపంచం యొక్క చురుకైన పరివర్తన యొక్క చరిత్ర కూడా. అయినప్పటికీ, మేము స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నందున, భౌతిక ప్రపంచ చరిత్ర మరియు మానవ చరిత్ర రెండూ అపరాధం మరియు విచారణ స్థితిలో ఉన్నాయి. మేము దేవుని స్వీయ-సమాచార మార్పిడిని తిరస్కరించవచ్చు మరియు దేవుని వైపు ఈ చారిత్రక ఉద్యమంలోకి ప్రవేశించడానికి నిరాకరించవచ్చు. కానీ మన స్వేచ్ఛ ఎల్లప్పుడూ దేవుని వాస్తవికతలో ఉంది. మత చరిత్ర మరియు ముఖ్యంగా క్రైస్తవుడికి, ప్రపంచ చరిత్ర మానవ స్వేచ్ఛ ఉన్నప్పటికీ, దాని నెరవేర్పును కనుగొంటుందని తెలుసు.

పర్యవసానంగా, హైపోస్టాటిక్ యూనియన్ యొక్క సిద్ధాంతం కేవలం ఊహాజనిత సిద్ధాంతం కాదు. యేసు నిజంగా మానవుడు అనగా, అతను నిజంగా భూమి యొక్క భాగం, నిజంగా ఈ ప్రపంచ జీవ ప్రక్రియలో ఒక క్షణం, మానవ చరిత్రలో మానవుడు, ఎందుకంటే అతను “స్త్రీ నుండి జన్మించాడు” (గలతీయులు

4:4). అతను కూడా దేవుని స్వీయ-సంభాషణను అందుకున్నాడు, మరియు అతను కూడా దానిని అంగీకరించి, ఆ అంగీకారాన్ని పొందుతాడు. ఆ సూత్రాన్ని ఎక్కువగా నొక్కి చెప్పలేము. వాక్కు మాంసంగా మారింది. వాక్కు కేవలం మాంసానికి దగ్గరగా లేదు, అందువల్ల, జ్ఞానవాదులు వాదించినట్లుగా, ప్రపంచ స్ఫూర్తిని ప్రభావితం చేయడం ద్వారా ప్రపంచాన్ని పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. పదం మాంసాన్ని పట్టుకుంటుంది మరియు దాని భౌతికత్వంలో వ్యక్తీకరించ బడుతుంది. మాంసం ద్వారానే పదం ప్రపంచానికి ఉంది. మాంసం చేసిన మాటలో ఆత్మ మరియు మాంసం ఒకటి. అవతారం గురించి అలాంటి అవగాహన, భగవంతుడు కూడా అవతారం లేని ప్రపంచాన్ని సృష్టించగలడని రహ్నెర్ ఏ విధంగానూ ఖండించలేదు. మరో మాటలో చెప్పాలంటే, దయ మరియు అవతారంలో జరిగే అంతిమ పరాకాష్ట, పదార్థం యొక్క స్వయం ప్రతిపత్తిని దేవుడు తిరస్కరించవచ్చు. దిగువ నుండి ఉన్నత దశకు ప్రతి కదలిక ఎల్లప్పుడూ ఊహాతీతమైనది మరియు అనవసరమైనది. స్వీయ-పరివర్తన అనేది ఒక స్థాయి నుండి మరొక స్థాయికి దూకుతుంది, ఎందుకంటే ఇది జీవితానికి భగవంతుడి ఉనికి మాత్రమే. నజరేయుడైన యేసు తనను తాను, ఎంత అసంపూర?ంగా మరియు క్రమంగా ఈ రక్షకుడని అర్థం చేసుకున్నాడు, మరియు అతని పునరుత్థానం అతను అలాంటిదని స్థాపించింది మరియు స్పష్టమైంది. అతను తనను తాను మరొక ప్రవక్తగా భావించలేదు, కాని ఆయన దేవుని రాజ్యంలోకి ప్రవేశించినందుకు ఆయన పట్ల మన ప్రతిచర్యను నిర్ణయాత్మకంగా చేసాడు. నిజమే, యేసు స్వయంగా రాజ్యం.

### 3. పారదర్శక క్రిస్టాలజీ అభివృద్ధి బట్టి మనం చెప్పగలను:

మానవుడు ఎల్లప్పుడూ మరియు తప్పించుకోలేని అనుభవాలలో ఒక పారదర్శక క్రిస్టాలజీ దాని ప్రారంభ బిందువును తీసుకుంటుంది, అది వారికి వ్యతిరేకంగా నిరసన రూపాన్ని తీసుకున్నప్పుడు కూడా, సంపూర్ణతకు వాదనను సంతృప్తిపరచలేని అనుభవాలు లేదా సంపూర్ణ నెరవేర్పు మరియు మోక్షానికి అనుభవం యొక్క

ముందు భాగంలో మరియు ఈ అనుభవాల ద్వారా తక్షణ "వస్తువులలో" మధ్యవర్తిత్వం, అయితే ఈ అనుభవాల దృష్ట్యా మనిషి అనివార్యంగా చేసే వాదన.

పారదర్శక క్రిస్టాలజీ యొక్క విధానం కింది వాటిలో మరింత ఖచ్చితంగా ఉంటుంది. మొదటిది, ఒక మానవ శాస్త్రంలో మనం ఇక్కడ ఊహించుకుంటు న్నాము మరియు దీని విధానం మనం కొన్ని సూచనలు ఇస్తున్నాము, సూత్రప్రాయంగా ఇది పని చేయగలిగినప్పటికీ, మానవుడు జ్ఞానం మరియు స్వేచ్ఛ యొక్క ప్రతి వర్గీకరణ చర్యలో అతీంద్రియ అవసరాల ఉనికిని అర్థం చేసుకున్నాడు. ఎల్లప్పుడూ తనను మరియు వర్గీకృత వస్తువును అపారమయిన రహస్యం వైపుకు మించి, దాని ద్వారా చర్య మరియు వస్తువు తెరవబడి, భరిస్తుంది, మనం దేవున్ని పిలిచే రహస్యం. అతని ఉనికి యొక్క అన్ని కోణాలలో ఇది నిజం: అతని జ్ఞానం, అతని ఆత్మాశ్రయత, అతని స్వేచ్ఛ, అతని వ్యక్తిగత సంబంధాలు మరియు భవిష్యత్తుతో అతని సంబంధం మరియు మొదలైనవి. ఈ కొలతలు ప్రతి ఒక్కటి వ్యక్తిగతంగా మరియు అన్నింటినీ కలిపి తీసుకున్న విరామం లక్షణం విషయంలో కూడా ఇది నిజం, కోరిన ఐక్యత ("సయోధ్య") మరియు ఎప్పటినుంచో ఉన్న బహుళత్వం మధ్య విరామం.

